ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts
సంపుటి - 02 సంచిక -303 పేజీలు - 8 వెల - 03/- మంగళవారం17 ఫిబ్రవరి 2026

# "గ్రేట్ వర్క్"


## ఏపీ ప్రభుత్వంపై బిల్ గేట్స్ ప్రశంసలు


### పౌరసేవల తీరు ప్రశంశనీయం

**డేటా సంరక్షణ తదితర అంశాలపై ఆరా**

**ఆర్టీజీఎస్‌ను బాబుతో కలసి సందర్శించిన గేట్**

**టెక్నాలజీ ఆధారిత సేవలపై బాబు వివరణ**





అమరావతి, **ఫిబ్రవరి 16 (రిపబ్లిక్ న్యూస్)**
డేటా లేక్, వాట్సప్ గవర్నెన్స్ ద్వారా పౌర సేవల్ని సులభతరం చేయడం బాగుందని ఫౌండేషన్ వ్యవస్థాపక ఛైర్మన్ బిల్‌గేట్స్ అభినందించారు. ఆంధ్రప్రదేశ్ అనుసరిస్తున్న విధానాలను పరిశీలించిన గేట్స్ చంద్రబాబును ప్రశంసించారు. రాజధానిలో 30 శాతం గ్రీన్ అండ్ బ్లూ ప్రణాళిక బాగుందంటూ బిల్ గేట్స్ వ్యాఖ్యానించారు. రాజధాని నిర్మాణ తీరును ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించగా.. 'గ్రేట్ వర్క్' అంటూ బిల్ గేట్స్ కితాబిచ్చారు.ఆంధ్రప్రదేశ్ పర్యటనలో ఉన్న బిల్‌గేట్స్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి సచివాలయంలోని రియల్‌టైమ్ గవర్నెన్స్ కమాండ్ సెంటర్‌ను సోమవారం సందర్శించారు. ఆర్టీజీఎస్ కేంద్రం నుంచి పాలనలో టెక్నాలజీ వినియోగాన్ని దగ్గరుండి పరిశీలించారు. రియల్ టైమ్ గవర్నెన్స్ ద్వారా పౌర సేవల్ని వేగంగామిగతా 2లో...

# మానవాళి పురోగతికి ఏఐ



**ఢిల్లీలో ప్రారంభమైన 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్'**

**80 దేశాల ప్రతినిధులు, 500 మందికి పైగా ఏఐ నిపుణుల హాజరు**

**ఫిబ్రవరి 19న ప్రధాని మోదీ చేతుల మీదుగా ప్రారంభోత్సవ ప్రసంగం**

**గ్లోబల్ సౌత్‌లో ఈ స్థాయిలో ఏఐపై సదస్సు జరగడం ఇదే ప్రప్రథమం**

**ఏఐ ఛాలెంజ్‌ల ఫైనలిస్టులు తమ ఆవిష్కరణలను ప్రదర్శించనున్నారు**

ఢిల్లీ **ఫిబ్రవరి 16 (రిపబ్లిక్ న్యూస్)**
దేశ రాజధాని ఢిల్లీ వేదికగా 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026' సోమవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ సదస్సులో 80కి పైగా దేశాల నేతలు, 500 మందికి పైగా గ్లోబల్ ఏఐ నిపుణులు, సీఈఓలు, పరిశోధకులు పాల్గొంటున్నారు. సమ్మిళిత వృద్ధి, సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనలో కృత్రిమ మేధ (ఏఐ) పాత్రపై ఈ సదస్సులో ప్రధానంగా చర్చిస్తారు. గ్లోబల్ సౌత్‌లో ఈ స్థాయిలో ఏఐపై సదస్సు జరగడం ఇదే ప్రప్రథమం కావడం విశేషం.మిగతా 2లో...



## జేఈఈ మెయిన్స్ ఫలితాలు విడుదల..

### ముగ్గురు తెలుగు విద్యార్థులకు 100 పర్సంటైల్

**దేశవ్యాప్తంగా 12 మందికి 100 పర్సంటైల్ స్కోర్**

**టాపర్లలో ఏపీ నుంచి ఇద్దరు, తెలంగాణ నుంచి ఒకరు**

**మహిళా టాపర్‌గా 99.99 పర్సంటైల్‌తో హర్యానా అమ్మాయి**

**ఏప్రిల్‌లో రెండో సెషన్ పరీక్షకు అవకాశం**

ఢిల్లీ **ఫిబ్రవరి 16 (రిపబ్లిక్ న్యూస్)**
దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు ఎంతో ఉత్కంఠగా ఎదురుచూస్తున్న జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ (జేఈఈ) మెయిన్స్ 2026 జనవరి సెషన్ ఫలితాల్లో తెలుగు విద్యార్థులు తమ సత్తాను మరోసారి చాటారు. జాతీయ పరీక్షల మండలి సోమవారం విడుదల మిగతా 2లో...

## ఏపీలో విలీనమైన 5 గ్రామాలను తిరిగివ్వండి

**సీఎం చంద్రబాబు ముందు తుమ్మల కీలక ప్రతిపాదనలు**

**సరిహద్దుల్లోని సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణపై కీలక చర్చలు**

**రెండు రాష్ట్రాల మధ్య సహకారంతో సమస్యలు పరిష్కరించుకోవాలని నిర్ణయం**



అమరావతి, **ఫిబ్రవరి 16 (రిపబ్లిక్ న్యూస్)**
తెలుగు రాష్ట్రాల మధ్య నెలకొన్న సరిహద్దు సమస్యల పరిష్కారం దిశగా కీలక పరిణామం చోటుచేసుకుంది. తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమవారం ఉండవల్లిలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో సమావేశమయ్యారు. ఈ భేటీలో రెండు రాష్ట్రాల మధ్య సమన్వయంతో పరిష్కరించుకోవాల్సిన పలు మిగతా 2లో...



## కేంద్ర నిధులపై దృష్టి పెట్టండి

### అధికారులకు సిఎస్ ఆదేశాలు

హైదరాబాద్,ఎ **ఫిబ్రవరి 16 (రిపబ్లిక్ న్యూస్)** కేంద్ర ప్రభుత్వం నుండి రావాల్సిన నిధులను రాబట్టుకునేందుకు తగిన కార్యాచరణను రూపొందించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు ఉన్నతాధికారులను ఆదేశించారు. సోమవారం డా.బి.ఆర్.అంబేద్కర్ సచివాలయంలో వివిధ విభాగాల కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులతో ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం జరిగింది.మిగతా 2లో...

## అంబటి కస్టడీ, బెయిల్ పిటిషన్లపై తీర్పు రిజర్వ్

**సంక్రాంతి సంబరాల పేరుతో లక్కీడ్రా నిర్వహించిన కేసు**

**అంబటికి బెయిల్ మంజూరు చేయాలని కోర్టును కోరిన న్యాయవాది పొన్నవోలు**

**పూర్తి స్థాయి విచారణ కోసం కస్టడీ అవసరమన్న పోలీసుల తరపు న్యాయవాది**



## యుద్ధ నౌకల విన్యాసాలు

**విశాఖలో అంతర్జాతీయ నౌకాదళ ఉత్సవాలు**

**50 దేశాలు, 70 యుద్ధనౌకలతో మెగా వేడుకలు**

**పది రోజుల పాటు కొనసాగనున్న వేడుకలు**

**18న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రాక**



## ఏడింట 5 కార్పొరేషన్‌లు కాంగ్రెస్ కైవసం..


**11 మున్సిపాలిటీల్లో ఎన్నిక వాయిదా**

**రామగుండం, నిజామాబాద్, మహబూబ్ నగర్, మంచిర్యాల, నల్గొండలను దక్కించుకున్న కాంగ్రెస్**

**కరీంనగర్‌లో బీజేపీ, కొత్తగూడెంలో సీపీఐ విజయం**

**జనగాం, తొర్రూర్, క్యాతనపల్లి, జహీరాబాద్ మున్సిపాలిటీల్లో ఎన్నిక వాయిదా**

హైదరాబాద్ **ఫిబ్రవరి 16 (రిపబ్లిక్ న్యూస్)**
మున్సిపల్ పాలక మండలి ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ జోరు కొనసాగింది. మేయర్, డిప్యూటీ మేయర్, చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల్లో సత్తా చాటింది.మొత్తం 116 మున్సిపాల్టీల్లో కోరం లేక 11 మున్సిపాల్టీల్లో ఎన్నిక మంగళవారానికి వాయిదా పడింది. మిగిలిన 105 మున్సిపాల్టీల్లో మేయర్, డిప్యూటీ మేయర్, చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యింది. ఈ సందర్భంగా హంగ్ ఏర్పడిన మున్సిపాల్టీల్లో రాజకీయ పరిణామాలు వేగంగా మారిపోయాయి. మొత్తం 36 మున్సిపాల్టీల్లో హంగ్ ఏర్పడగా, 11 చోట్ల ఎన్నిక వాయిదా పడింది.మిగతా 2లో...



# విశాఖలో అంతర్జాతీయ నౌకాదళ ఉత్సవాలు

(మొదటి పేజీ తరువాయి)

భారత నౌకాదళం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే 'అంతర్జాతీయ నౌకాదళ సమీక్ష' నిన్న విశాఖపట్నంలో ఘనంగా ప్రారంభమైంది. మన దేశంలో మూడోసారి జరుగుతున్న ఈ మెగా ఈవెంట్‌కు విశాఖపట్నం రెండోసారి వేదిక అయింది. 2016లో జరిగిన తర్వాత మరోసారి 2026లోనూ విశాఖనే ఎంపిక చేయడం ద్వారా నగర ప్రాధాన్యతను భారత నౌకాదళం మరోసారి చాటిచెప్పింది. ఈ వేడుకలు ఫిబ్రవరి 25 వరకు పది రోజుల పాటు కొనసాగనున్నాయి. ఈ కార్యక్రమాల్లో సుమారు 50 దేశాల నుంచి 4,000 మంది అతిథులు, 70కి పైగా అత్యాధునిక యుద్ధనౌకలు పాల్గొంటున్నట్లు అధికారులు తెలిపారు. ఈ పది రోజులు విశాఖ నగరం నేవీ సిబ్బంది సందడి, యుద్ధనౌకల వెలుగులతో ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. ఈసారి ఉత్సవాలు కేవలం పరిమితం కాకుండా మూడు ప్రధాన కార్యక్రమాల సమాహారంగా నిర్వహిస్తున్నారు. IF=తో పాటు ప్రతి రెండేళ్లకోసారి జరిగే 'మిలాన్' మల్టీలాటరల్ నేవల్ ఎక్సర్‌సైజెస్, అలాగే ఇండియన్ ఓషన్ నేవల్ సింపోజియం (ఐఓఎన్ఎస్) కార్యక్రమాలు కూడా విశాఖలోనే జరగనున్నాయి. దీంతో హిందూ మహాసముద్ర పరీవాహక దేశాలు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న మిత్రదేశాలతో సముద్ర భద్రత, పరస్పర సహకారం అంశాలపై కీలక చర్చలు జరగనున్నాయి. నిన్న సాయంత్రం 'మిలాన్' పేరుతో ప్రత్యేక గ్రామాన్ని ప్రారంభించడం ద్వారా ఈ ఉత్సవాలకు అంకురార్పణ చేశారు. ఈ గ్రామంలో భారతదేశంలోని అన్ని రాష్ట్రాల సంస్కృతీ సంప్రదాయాలను ప్రతిబింబించేలా స్టాల్స్ ఏర్పాటు చేయగా.. విదేశీ అతిథులకు ఇది 'మినీ ఇండియా'గా కనిపిస్తోంది. కాగా, ఫిబ్రవరి 18న రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము యుద్ధనౌకలను సమీక్షించనున్నారు. ఫిబ్రవరి 19న ఆర్‌కే బీచ్‌లో నిర్వహించే 'ఇంటర్నేషనల్ సిటీ పరేడ్' అత్యంత వైభవంగా జరగనుంది. ఈ పరేడ్‌కు సీఎం నారా చంద్రబాబు నాయుడు హాజరుకానున్నారు. అలాగే ఫిబ్రవరి 21 నుంచి 25 వరకు సముద్రంలో జరగనున్న యుద్ధ విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. గతంలో అండమాన్‌కు పరిమితమైన 'మిలాన్' విన్యాసాలను ఈసారి మెరుగైన మౌలిక వసతుల దృష్ట్యా విశాఖకు మార్చడం పర్యాటక రంగానికి ఊతమిస్తుందని భావిస్తున్నారు. ఈ కార్యక్రమాల ద్వారా భారత నౌకాదళ శక్తిసామర్థ్యాలు ప్రపంచానికి చాటిచెప్పడమే కాకుండా, వివిధ దేశాల యుద్ధనౌకలు, జలాంతర్గాములను దగ్గర నుంచి చూసే అరుదైన అవకాశం ప్రజలకు లభించనుంది.

# యుద్ధ నౌకల విన్యాసాలు

హకారం అంశాలపై కీలక చర్చలు జరగనున్నాయి. నిన్న సాయంత్రం 'మిలాన్' పేరుతో ప్రత్యేక గ్రామాన్ని ప్రారంభించడం ద్వారా ఈ ఉత్సవాలకు అంకురార్పణ చేశారు. ఈ గ్రామంలో భారతదేశంలోని అన్ని రాష్ట్రాల సంస్కృతీ సంప్రదాయాలను ప్రతిబింబించేలా స్టాల్స్ ఏర్పాటు చేయగా.. విదేశీ అతిథులకు ఇది 'మినీ ఇండియా'గా కనిపిస్తోంది. కాగా, ఫిబ్రవరి 18న రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము యుద్ధనౌకలను సమీక్షించనున్నారు. ఫిబ్రవరి 19న ఆర్‌కే బీచ్‌లో నిర్వహించే 'ఇంటర్నేషనల్ సిటీ పరేడ్' అత్యంత వైభవంగా జరగనుంది. ఈ పరేడ్‌కు సీఎం నారా చంద్రబాబు నాయుడు హాజరుకానున్నారు. అలాగే ఫిబ్రవరి 21 నుంచి 25 వరకు సముద్రంలో జరగనున్న యుద్ధ విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. గతంలో అండమాన్‌కు పరిమితమైన 'మిలాన్' విన్యాసాలను ఈసారి మెరుగైన మౌలిక వసతుల దృష్ట్యా విశాఖకు మార్చడం పర్యాటక రంగానికి ఊతమిస్తుందని భావిస్తున్నారు. ఈ కార్యక్రమాల ద్వారా భారత నౌకాదళ శక్తిసామర్థ్యాలు ప్రపంచానికి చాటిచెప్పడమే కాకుండా, వివిధ దేశాల యుద్ధనౌకలు, జలాంతర్గాములను దగ్గర నుంచి చూసే అరుదైన అవకాశం ప్రజలకు లభించనుంది.

# "గ్రేట్ వర్క్"





(మొదటి పేజీ తరువాయి)

అందిస్తున్న తీరు, ఫలితాలను గేట్స్‌కు ఈ సందర్భంగా చంద్రబాబు వివరించారు. డేటాలేక్, అవేర్ 2.0, వాట్సప్ గవర్నెన్స్, సంజీవని ప్రాజెక్టు, రాజధాని అమరావతి ప్రాజెక్టుల గురించి బిల్‌గేట్స్ తెలుసుకున్నారు. ఆర్టీజీఎస్‌లోని డిస్‌ప్లే వాల్స్‌పై ప్రజంటేషన్లను పరిశీలించారు. డేటా లేక్ ద్వారా అన్ని ప్రభుత్వ శాఖలను అనుసంధానిం చామని సీఎం వివరించారు. డేటా లేక్, వాట్సప్ గవర్నెన్స్ ద్వారా పౌర సేవల్ని సులభతరం చేయడం బాగుందని ఈ సందర్భంగా బిల్‌గేట్స్ కితాబిచ్చారు. అవేర్ 2.0 ద్వారా రియల్ టైమ్‌లో సమాచారాన్ని సేకరించి, వేగంగా నిర్ణయాలు తీసుకుంటున్నట్టు గేట్స్‌కు సీఎం చంద్రబాబు తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, పాలసీల అమలుపై ప్రజాభిప్రాయం సేకరిస్తున్న తీరునూ పరిశీలించారు. కీ పర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ ద్వారా జీఎస్డీపీ పెరుగుదలను ఎప్పటికప్పుడు అంచనా వేస్తున్నట్టు తెలిపారు. ప్రాపర్టీ రికార్డుల భద్రతకు ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటున్నారని బిల్‌గేట్స్ ప్రశ్నించగా.. బ్లాక్ చెయిన్ టెక్నాలజీతో ల్యాండ్ రికార్డులు భద్రపరుస్తున్నామని, భూ రికార్డులపై క్యూఆర్ కోడ్ వంటి విధానాలతో పారదర్శకంగా ఉండేలా చర్యలు తీసుకున్నామని అధికారులు వివరించారు. గేట్స్ ఫౌండేషన్ సహకారంతో చిత్తూరు జిల్లాలో కొనసాగుతున్న సంజీవని ప్రాజెక్టు అమలు గురించి కూడా ఈ సందర్భంగా బిల్‌గేట్స్ ఆరా తీశారు. బ్లడ్ ప్రెషర్, డయాబెటిస్ లాంటి పరీక్షల వివరాలను ఎలా నమోదు చేస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. కుప్పంలో అమలు చేసిన సంజీవని ప్రాజెక్టు చాలా చక్కగా ఉందని అభిప్రాయం వ్యక్తం చేస్తూ 'నైస్' అంటూ కొనియాడారు. ప్రజల డిజిటల్ హెల్త్ రికార్డులను అనుసరించి వారి లైఫ్‌స్టైల్, ఆహారం తదితర అంశాల్లో సలహాలు ఇస్తున్నామని అధికారులు తెలిపారు. ఏఐ వినియోగంతో ప్రజారోగ్య సేవలను మరింత మెరుగు పరిచేలా చూస్తున్నామని సీఎం వివరించారు. అందుకు బిల్‌గేట్స్ 'గ్రేట్' అంటూ కితాబిచ్చారు. ప్రజా రాజధాని అమరావతి నిర్మాణ వివరాలనూ బిల్‌గేట్స్ అడిగి తెలుసుకున్నారు. రాజధాని నిర్మాణ తీరును బిల్ గేట్స్‌కు ముఖ్యమంత్రి వివరించగా.. గ్రేట్ వర్క్ అంటూ కొనియాడారు.

### బిల్‌గేట్స్‌కు ఆహ్వానం పలకడం ఆనందం

**పలు రంగాల్లో ఆయనతో చర్చిస్తున్నాం**

**ఎక్స్ వేదికగా ఐటీశాఖ మంత్రి లోకేశ్ వెల్లడి**

గేట్స్ ఫౌండేషన్ చైర్మన్ బిల్ గేట్స్ ఆంధ్రప్రదేశ్‌లో అడుగుపెట్టారు. ఈ సందర్భంగా సామాజిక మాధ్యమం ఎక్స్‌లో విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్, ఆర్టీజీఎస్ శాఖల మంత్రి నారా లోకేశ్ ఆసక్తికర ట్వీట్ చేశారు. బిల్ గేట్స్‌కు అమరావతి హృదయపూర్వక స్వాగతం పలుకుతోందని ఆయన పేర్కొన్నారు. గన్నవరం



విమానాశ్రయంలో బిల్ గేట్స్‌ను సహచర మంత్రులతో కలిసి సాదరంగా స్వాగతించడం ఆనందంగా ఉందని మంత్రి తెలిపారు. గేట్స్ ఫౌండేషన్ చైర్మన్ బిల్ గేట్స్‌తో ఆరోగ్యం, వ్యవసాయం, విద్య, సాంకేతిక ఆధారిత పరిపాలన రంగాల్లో భాగస్వామ్యాలను మరింత బలోపేతం చేసే అంశాలపై సచివాలయంలో చర్చిస్తున్నట్లు లోకేశ్ తెలిపారు. ప్రజలకు పటిష్టమైన, అత్యంత ప్రభావం కలిగించే పరిష్కారాలను అందించేందుకు గేట్స్ ఫౌండేషన్‌తో సన్నిహితంగా పనిచేయడానికి ఆంధ్రప్రదేశ్ ఎదురు చూస్తోందని మంత్రి లోకేశ్ తెలిపారు. గన్నవరం ఎయిర్‌పోర్టులో సహచర మంత్రులు వంగలపూడి అనిత, అచ్చెన్నాయుడు, సత్యకుమార్ యాదవ్‌లతో కలిసి బిల్ గేట్స్‌ను మంత్రి లోకేశ్ స్వాగతించారు.

# ఏపీలో విలీనమైన 5 గ్రామాలను తిరిగివ్వండి

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమైన అంశాలపై చర్చించారు. ముఖ్యంగా, రాష్ట్ర విభజన సమయంలో ఆంధ్రప్రదేశ్‌లో విలీనం చేసిన ఐదు గ్రామ పంచాయతీలను తిరిగి తెలంగాణలో కలపాలని తుమ్మల చంద్రబాబుకు ప్రధానంగా విజ్ఞప్తి చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు సమీపంలో ఉన్న యటపాక, కన్నాయిగూడెం, పిచుకలపాడు, పురుషోత్తపట్నం, గుండాల పంచాయతీలను తెలంగాణకు బదిలీ చేయాలని ఆయన కోరారు. ఈ గ్రామాలు భౌగోళికంగా తెలంగాణ భూభాగంలో ఉన్నప్పటికీ, పరిపాలనపరంగా ఏపీలో ఉండటంతో అక్కడి గిరిజన ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తుమ్మల వివరించారు. జిల్లా కేంద్రాలకు వెళ్లాలంటే గంటల తరబడి ప్రయాణించాల్సి రావడం, అంతర్రాష్ట్ర చెక్‌పోస్టుల సమస్యలు, పరిపాలనాపరమైన ఇబ్బందులను ఆయన చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. భద్రాచలం రామాలయానికి చెందిన కొన్ని భూములు ఏపీ పరిధిలో ఉండటం వల్ల తలెత్తుతున్న సమస్యలను కూడా ప్రస్తావించారు.

ఈ సమావేశంలో మరికొన్ని కీలక ప్రతిపాదనలను కూడా తుమ్మల సీఎం చంద్రబాబు ముందుంచారు. తిరుమలలో తెలంగాణ భక్తుల సౌకర్యార్థం యాత్రికుల భవనం నిర్మించడానికి 5 ఎకరాల భూమిని కేటాయించాలని కోరారు. అలాగే, ఖమ్మం జిల్లాలో టీటీడీ ఆలయ నిర్మాణానికి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. వీటితో పాటు, ఖమ్మం జిల్లాలోని పెద్దవాగు ప్రాజెక్టు శాశ్వత మరమ్మతుల అంశాన్ని కూడా చర్చించారు. ఈ ప్రాజెక్టు కింద 85 శాతం ఆయకట్టు ఏపీలోనే ఉన్నందున, మరమ్మతుల కోసం అయ్యే రూ.92.20 కోట్ల ఖర్చును 85:15 నిష్పత్తిలో భరించేందుకు అంగీకరించాలని సూచించారు.

ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తుమ్మల ఆయనతో భేటీ కావడం ఇదే తొలిసారి. కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వంలో చంద్రబాబు కీలక పాత్ర పోషిస్తున్నందున, ఆయన చొరవ తీసుకుంటే దశాబ్దాలుగా ఉన్న ఈ సమస్యలు త్వరగా పరిష్కారమవుతాయని తుమ్మల ఆశాభావం వ్యక్తం చేశారు.

# అంబటి కస్టడీ, బెయిల్ పిటిషన్లపై తీర్పు రిజర్వ్

అమరావతి, **ఫిబ్రవరి 16 (రిపబ్లిక్ న్యూస్)**

మాజీ మంత్రి, వైసీపీ నేత అంబటి రాంబాబు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌తో పాటు పోలీస్ కస్టడీ కోరుతూ దాఖలైన పిటిషన్లపై గుంటూరు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో విచారణ జరిగింది. ఇరుపక్షాల వాదనలు విన్న కోర్టు తీర్పును 18వ తేదీకి రిజర్వ్ చేసింది.

ఈ కేసు 2023 సంక్రాంతి సంబరాల పేరుతో నిర్వహించిన లక్కీ డ్రా వ్యవహారానికి సంబంధించినది. అంబటి రాంబాబు తరఫున పొన్నవోలు సుధాకరరెడ్డి వాదనలు వినిపించారు. తీవ్ర నేరాలు, జీవితఖైదు శిక్షలు పడే కేసుల్లోనే బెయిల్ నిరాకరించాలని ఈ సందర్భంగా పొన్నవోలు అన్నారు. ఏడేళ్లలోపు శిక్ష పడే కేసుల్లో రిమాండ్ అవసరం లేదని చెప్పారు. ఈ కేసులో రెండేళ్లలోపు శిక్ష విధించే సెక్షన్లు మాత్రమే ఉన్నాయి కాబట్టి కస్టడీ అవసరం లేదని... బెయిల్ మంజూరు చేయాలని కోర్టును కోరారు.

పోలీసుల తరఫున న్యాయవాది తన వాదనలు వినిపిస్తూ... అంబటి రాంబాబు లాటరీ పేరుతో డబ్బులు వసూలు చేసి మోసం చేశారని... పూర్తి స్థాయి విచారణ కోసం పోలీస్ కస్టడీ అవసరమని కోర్టును కోరారు. ఇరు పక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి బెయిల్, పోలీస్ కస్టడీ పిటిషన్లపై తీర్పును రిజర్వ్ చేశారు. ఈ కేసులో కోర్టు ఏ నిర్ణయం తీసుకుంటుందన్నది రాజకీయ వర్గాల్లో ఆసక్తిగా మారింది.

# జేఈఈ మెయిన్స్ ఫలితాలు విడుదల..

(మొదటి పేజీ తరువాయి)

చేసిన ఈ ఫలితాల్లో దేశవ్యాప్తంగా 100 పర్సంటైల్ సాధించిన 12 మంది టాపర్ల జాబితాలో ముగ్గురు తెలుగు రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు స్థానం సంపాదించారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన నరేంద్రబాబు గారి మహిత్, పసల మోహిత్ లతో పాటు తెలంగాణకు చెందిన వివాన్ శరద్ మహేశ్వరి ఈ ఘనత సాధించి తెలుగు రాష్ట్రాలకు గర్వకారణంగా నిలిచారు. ఎస్సీ కేటగిరిలో ఏపీకి చెందిన దేవ శ్రీవేద్ టాపర్‌గా నిలిచాడు.నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) ఈ ఏడాది జనవరి 21 నుంచి 29 వరకు జేఈఈ మెయిన్స్ మొదటి సెషన్ పరీక్షలను నిర్వహించింది. ఈ పరీక్షలకు దేశవ్యాప్తంగా మొత్తం 13,55,293 మంది విద్యార్థులు రిజిస్టర్ చేసుకోగా, వారిలో 13,04,653 మంది (96.26%) హాజరయ్యారు. సోమవారం విడుదల చేసిన ఫలితాల్లో బీఈ/బీటెక్ (పేపర్ 1) విభాగంలో 12 మంది విద్యార్థులు నూటికి నూరు శాతం మార్కులతో అగ్రస్థానంలో నిలిచారు. అయితే, ఈ 12 మందిలో ఒక్క మహిళా అభ్యర్థి కూడా లేకపోవడం గమనార్హం. అత్యధికంగా రాజస్థాన్ నుంచి ముగ్గురు విద్యార్థులు టాపర్లుగా నిలిచారు. మహిళల విభాగంలో హర్యానాకు చెందిన అషి గ్రేవాల్ 99.9969766 పర్సంటైల్‌తో అగ్రస్థానంలో నిలిచింది. విద్యార్థులు తమ అప్లికేషన్ నంబర్, పుట్టినతేదీ వివరాలను ఉపయోగించి అధికారిక వెబ్‌సైట్లయిన jeemain.nta.nic.in మరియు nta.ac.in నుంచి తమ స్కోర్ కార్డులను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. నార్మలైజేషన్ పద్ధతి ద్వారా తుది పర్సంటైల్‌ను లెక్కించినట్లు ఎన్టీఏ వెల్లడించింది.

ఈ సెషన్‌లో ఆశించిన స్కోరు రాని విద్యార్థులు నిరాశ చెందాల్సిన అవసరం లేదని, ఏప్రిల్ 2026లో జరగనున్న రెండో సెషన్ పరీక్షలకు హాజరై తమ ప్రతిభను మెరుగుపరుచుకోవచ్చని ఎన్టీఏ సూచించింది. రెండో సెషన్‌కు రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైంది. జేఈఈ మెయిన్స్‌లో మంచి స్కోరు సాధించిన విద్యార్థులు జేఈఈ అడ్వాన్స్‌డ్‌కు అర్హత సాధిస్తారు. దీని ద్వారా దేశంలోని ప్రతిష్ఠాత్మక ఐఐటీలలో ప్రవేశాలు పొందే అవకాశం ఉంటుంది. మిగిలిన వారు ఎన్ఐటీలు, ట్రిపుల్ ఐటీలు, ఇతర కేంద్ర ప్రభుత్వ విద్యా సంస్థల్లో అడ్మిషన్ల కోసం దరఖాస్తు చేసుకోవచ్చు.

# మానవాళి పురోగతికి ఏఐ

(మొదటి పేజీ తరువాయి)




ఫిబ్రవరి 20 వరకు ఐదు రోజుల పాటు ఈ సదస్సు కొనసాగుతుంది. ఫిబ్రవరి 19న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభోపన్యాసం చేస్తారు. సమ్మిళిత, బాధ్యతాయుతమైన ఏఐపై భారత్ విజన్‌ను, ప్రపంచ దేశాల సహకారంపై ఆయన తన ప్రసంగంలో దిశానిర్దేశం చేయనున్నారు. ఈ సదస్సులో 20 దేశాల అధినేతలు, 60 మంది మంత్రులు, ఉప మంత్రులు పాల్గొంటున్నారు.ఈ సదస్సులో భాగంగా నిర్వహిస్తున్న 'ఏఐ ఫర్ ఆల్', 'ఏఐ బై హర్', 'యువ ఏఐ' పేర్లతో మూడు గ్లోబల్ ఇంపాక్ట్ ఛాలెంజ్‌లు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. ఈ ఛాలెంజ్‌లకు 60 దేశాల నుంచి 4,650కి పైగా అప్లికేషన్లు రావడం, బాధ్యతాయుత ఏఐ ఆవిష్కరణలలో భారత్ గ్లోబల్ హబ్‌గా ఎదుగుతోందనడానికి నిదర్శనంగా నిపుణులు పేర్కొంటున్నారు. వీటిలో ఫైనలిస్టులుగా ఎంపికైన 70 బృందాలు ఫిబ్రవరి 16, 17 తేదీల్లో భారత్ మండపం, సుష్మా స్వరాజ్ భవన్‌లలో తమ ఆవిష్కరణలను ప్రదర్శిస్తాయి.

ఇదే క్రమంలో, ఫిబ్రవరి 18న ఐఐటీ హైదరాబాద్ భాగస్వామ్యంతో 'ఏఐ, దాని ప్రభావం' అనే అంశంపై రీసెర్చ్ సింపోజియం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్, ఎస్టోనియా అధ్యక్షుడు అలర్ కారిస్ హాజరవుతున్నారు. ఈ సింపోజియంలో ప్రపంచవ్యాప్తంగా ప్రఖ్యాత ఏఐ మార్గదర్శకులు, పరిశోధనా సంస్థలు పాల్గొని తమ అభిప్రాయాలను పంచుకోవడం జరుగుతుంది.

# కేంద్ర నిధులపై దృష్టి పెట్టండి

(మొదటి పేజీ తరువాయి)

సమావేశంలో సి.ఎస్ మాట్లాడుతూ, కేంద్ర ప్రాయోజిత పథకాల నుండి రాష్ట్రానికి రావాల్సిన బకాయిలు, నిధులు మార్చి నెలాఖరులోగా సమీకరించుకునేందుకు ప్రణాళిక బద్ధంగా పనిచేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వ ఎస్ఎన్ఏ నిధులు, 15వ ఆర్థిక సంఘం గ్రాంట్స్, ఇతర పథకాల క్రింద రాష్ట్రానికి రావాల్సిన నిధులపై ప్రత్యేక దృష్టి సారించి, దీనిపై ఢిల్లీలో ఒక ప్రత్యేక అధికారిని నియమించుకొని సమన్వయం చేసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మున్సిపల్, విద్య, వైద్యారోగ్య,గిరిజన సంక్షేమ శాఖల వారీగా కేంద్రం నుంచి సుమారు 15 వేల కోట్ల రూపాయిలు రావాల్సి ఉందని, వీటిని సమీకరించుకొని రాష్ట్రంలోని పెండింగ్ పనులకు ఖర్చు చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా మార్చి 2, 3 తేదీల నుండి జూన్2వ తేదీ వరకు వివిధ అభివృద్ధి పనులపై వివిధ డిపార్టుమెంట్ల వారీగా 100 రోజుల కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని సిఎస్ అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా గ్రామీణాభివృద్ధి, మున్సిపల్, హెల్త్, ఎడ్యుకేషన్ విభాగాలలో ఈ ప్రణాకను సమర్థవంతంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో ఇటీవల గ్రామపంచాయతీ, మున్సిపల్ లోకల్ బాడీస్ ఎన్నికలు ముగిసినందున ఎన్నికైన వార్డుమెంబర్లు, సర్పంచులు, మున్సిపల్ కౌన్సలర్స్, కార్పొరేటర్స్ తదితర ప్రజాప్రతినిధులకు అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుపై అవగాహన కల్పించేందుకు బాధ్యతతో కూడిన విధులు నిర్వర్తించేందుకు ఈ వందరోజుల కార్యాచరణ ప్రణాళిక(100 డేస్ యాక్షన్ ఎ÷-లాన్) ఉపకరిస్తుందని సిఎస్ తెలిపారు. గ్రామాల్లో,పట్టణాల్లో పారిశుధ్య కార్యక్రమాలు, రోడ్ల మరమ్మతులు, రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని తాగునీటి ఎద్దడి లేకుండాకు తగు చర్యలు, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు ఈ యాక్షన్ ఎ÷-లాన్ రూపొందించాలని సూచించారు. రానున్న కేబినెట్ సమావేశానికి సంబంధించిన ప్రతిపాదనలను రేపటిలోగా సమర్పించాలని సిఎస్ సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు వికాస్ రాజ్, సి.వీ.ఆనంద్, ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శి శేషాద్రి, ముఖ్య కార్యదర్శులు సందీప్ సుల్తానియా, అహ్మద్ నదీమ్, ఎన్. శ్రీధర్, యోగితారాణా, కార్యదర్శులు క్రిస్టినా చొంగ్తు, టికె శ్రీదేవి, స్టీఫెన్ రవీంద్ర, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఏడింట 5 కార్పొరేషన్‌లు కాంగ్రెస్ కైవసం..

(మొదటి పేజీ తరువాయి)

మిగిలిన 25 హంగ్ ఏర్పడిన స్థానాల్లో 15 మున్సిపాల్టీలను కాంగ్రెస్ కైవసం చేసుకుంది. మరో 5 మున్సిపాల్టీల్లో బీఆర్ఎస్, 4 చోట్ల ఇండిపెండెంట్లు, మరోచోట ఫార్వర్డ్ బ్లాక్ పార్టీలు గెలుచుకున్నాయి. దీనితో కాంగ్రెస్‌పార్టీ గెలిచిన మొత్తం మున్సిపాల్టీల సంఖ్య 81కి చేరింది(ఫలితాల ప్రకటన రోజు కాంగ్రెస్ 66 చోట్ల పూర్తి మెజారిటీ సాధించిన విషయం తెలిసిందే).బీఆర్ఎస్ సంఖ్య 18కి పెరిగింది. (ఫలితాల రోజు పూర్తి మెజారిటీతో బీఆర్ఎస్ 13 చోట్ల గెలిచింది). అలాగే 7 కార్పొరేషన్లకు జరిగిన ఎన్నికల్లో ఐదింటిని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. కరీంనగర్‌లో బీజేపీ, కొత్తగూడెంలో సీపీఐ కార్పొరేషన్లను దక్కించుకున్నాయి. ఇండిపెండెంట్లు అదిలాబాద్, జమ్మికుంట, మహబూబాబాద్, భైంసా మున్సిపాల్టీలను గెలుచుకున్నారు. అయితే వీరంతా కాంగ్రెస్ మద్దతుతోనే గెలిచారు. వడ్డేపల్లి మున్సిపాల్టీలో ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ గుర్తుపై గెలిచిన వారందరూ కాంగ్రెస్‌లో చేరామని ప్రకటించినప్పటికి అధికారికంగా ఎన్నికల సంఘం వారిని గుర్తించలేదు. దాంతో వారు ఫార్వర్డ్ బ్లాక్ నుంచే గెలిచారని ప్రకటించింది. మున్సిపాల్టీల్లో ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం, వరంగల్, అదిలాబాద్, మహబూబ్‌నగర్, కరీంనగర్, నిజామాబాద్ జిల్లాల్లో హస్తం హవా కొనసాగింది.

ఇక్కడ 80 శాతానికి పైగా చైర్మెన్ పదవులను ఆ పార్టీ దక్కించుకుంది. ఉమ్మడి రంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో బీఆర్ఎస్ గట్టి పోటీ ఇచ్చింది. మెదక్ జిల్లాలోని ఇంద్రేశం మున్సిపాల్టీలో కోరం లేక చైర్మెన్ ఎన్నిక వాయిదా పడింది. ఆ జిల్లాలో మిగిలిన 18 స్థానాల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ చెరో 9 స్థానాలను దక్కించుకున్నాయి. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న సిరిసిల్ల మున్సిపాల్టీని ఆ పార్టీ కైవసం చేసుకుంది. రంగారెడ్డి జిల్లాలోని ఆమనగల్ మున్సిపాల్టీలో ఒక్క స్థానం దక్కిన కాంగ్రెస్‌కు చైర్మెన్ పీఠం దక్కింది. ఇక్కడ మొత్తం 15 వార్డులుండగా.. బీఆర్ఎస్ 8, బీజేపీ 6, కాంగ్రెస్ ఒక్క వార్డులో గెలిచింది. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవిల ఎక్స్ అఫిషియో ఓట్లతో ఆ సంఖ్య మూడుకు చేరింది. వారికి బీజేపీ సభ్యులు మద్దతు పలకడంతో ఒక స్థానంలో గెలిచిన హస్తం అమనగల్‌ను హస్తగతం చేసుకుంది.

**5 కార్పొరేషన్లలో 'హస్తం'**

మున్సిపల్ కార్పొరేషన్లలోనూ హస్తం జోరు కొనసాగింది. రాష్ట్రంలోని 7 మున్సిపల్ కార్పొరేషన్లకు జరిగిన ఎన్నికల్లో 5 చోట్ల మేయర్ పదవిని కాంగ్రెస్ కైవసం చేసుకుంది. నిజామాబాద్ మేయర్‌గా ఉమారాణి, రామగుండం మేయర్‌గా మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్‌గా పాతిపల్లి ఎల్లయ్య, మంచిర్యాల మేయర్‌గా ధరణి మధుకర్, డిప్యూటీ మేయర్‌గా సల్ల రమ్య మహేశ్, మహబూబ్‌నగర్ మేయర్‌గా గుమల్ మమత, డిప్యూటీ మేయర్‌గా ఎం సురేందర్ రెడ్డి, నల్లగొండ మేయర్‌గా బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్ పార్టీ నుంచి గెలుపొందారు. నిజామాబాద్, నల్లగొండ డిప్యూటీ మేయరుగా ఎంఐఎంకు చెందిన సల్మాతాహిన్ ఎండీ.అష్రఫ్‌అలీ గెలిచారు. కొత్తగూడెం, నిజామాబాద్, నల్లగొండ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ పదవులను ఏఐఎంఐఎం గెలుచుకుంది. కొత్తగూడెం మేయర్ పీఠాన్ని కాంగ్రెస్ మద్దతుతో సీపీఐ దక్కించుకుంది. ఆ పార్టీ కార్పొరేటర్ మూడ్ గణేశ్ మేయర్‌గా ప్రమాణస్వీకారం చేశారు. ఇక్కడ డిప్యూటీ మేయర్ పదవి కాంగ్రెస్‌కు చెందిన సిరిపురపు లలిత కుమారీకి దక్కింది. చివరి క్షణం వరకు ఉత్కంఠగా సాగిన కరీంనగర్ మేయర్, డిప్యూటీ మేయర్ పదవులు బీజేపీ వశమయ్యాయి. ఆ పార్టీకి చెందిన కొలగాని శ్రీనివాస్ మేయర్‌గా, వై.సునీల్ రావు డిప్యూటీ మేయర్‌గా ఎన్నికయ్యారు.

**11 మున్సిపాల్టీల్లో ఎన్నిక వాయిదా**

రాష్ట్రంలోని11 మున్సిపాల్టీల్లో వివిధ కారణాల వల్ల చైర్మెన్, వైస్ చైర్మెన్ ఎన్నిక వాయిదా పడింది. ఇల్లందు, సుల్తానాబాద్, ఇబ్రహీంపట్నం, కాగజ్‌నగర్, క్యాతనపల్లి, ఖానాపూర్, జహీరాబాద్, ఇంద్రేశం, డోర్నకల్, జనగామ, తొర్రూర్ మున్సిపాల్టీల్లో ఎన్నిక వాయిదా పడ్డట్టు ఎన్నికల సంఘం తెలిపింది. గతంలో ఈసీ ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం కోరం లేక పోవడం, లేదా మరే ఇతర కారణాల వల్ల 16న జరగాల్సిన ఎన్నిక వాయిదా పడితే ఆ మరుసటి రోజు 17న నిర్వహిస్తామని ప్రకటించింది. అయితే వాయిదా పడ్డ మున్సిపాల్టీల ఎన్నిక నిర్వహణ తేదీని ఇంకా అధికారికంగా ప్రకటించలేదు.రామగుండం, మంచిర్యాల, మహబూబ్ నగర్, నల్గొండలలో కాంగ్రెస్ పార్టీకి పూర్తి మెజారిటీ వచ్చింది. నిజామాబాద్ కార్పొరేషన్ బీజేపీకి అవకాశాలు ఉన్నప్పటికీ, మజ్లిస్ పార్టీ మద్దతుతో దీనిని కాంగ్రెస్ కైవసం చేసుకుంది.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:2023/87888
మంగళవారం17 ఫిబ్రవరి 2026

## శ్రీశైలం పాదయాత్రికులకు మాండ్ర.శివానందరెడ్డి సేవాదళ్ భావన రాము & టీమ్ ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం



**పాములపాడు ఫిబ్రవరి 9 రిపబ్లిక్ న్యూస్:-** పాములపాడు మండలంలోని, ఎర్రగూడూరు నేషనల్ హైవే రహదారి పక్కన జంబూల్లమ్మ దేవాలయం దగ్గర శ్రీశైలం వెళ్లే పాదయాత్రికులు, భక్తులకు మాండ్ర.శివానందరెడ్డి సేవాదళ్ భావన రాము టీమ్ ఆధ్వర్యంలో మహాశివరాత్రి సందర్భంగా ఐదు రోజులుగా అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఇది రెండో సంవత్సరం కూడా శివ స్వాముల కొరకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం మండల సాంస్కృతిక విభాగం అధ్యక్షులు భావన వినోద్ కుమార్, మిట్టకందాల సీనియర్ నాయకులు సంజన్న, నియాజ్, రామకృష్ణ, బూత్ 206 ఇంచార్జి నాగ శ్రీనివాసులు, తదితరులు పాల్గొని అన్నదాన కార్యక్రమం చేపట్టడం జరిగింది.

# ప్రేమ వ్యవహారం హత్యకు దారి

## - ముద్దాయికి జీవిత ఖైదు

**లక్ష్మిని గొంతు నులిమి హత్య చేసిన దేవదాసుపై కఠిన తీర్పు**

**పోలీసుల దర్యాప్తును ప్రశంసించిన ఎస్పీ విక్రాంత్ పాటిల్**



**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఫిబ్రవరి 16)**
కర్నూలు జిల్లాలో సంచలనం సృష్టించిన హత్య కేసులో ముద్దాయి దేవదాసుకు జీవిత ఖైదు విధిస్తూ ఆదోని రెండవ అదనపు జిల్లా జడ్జి మతి పి.జె. సుధా సోమవారం తీర్పు వెలువరించారు. సమగ్ర ఆధారాలతో కేసును నిరూపించిన పోలీసుల పనితీరును జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, ఐపీఎస్ అభినందించారు. గోనెగండ్ల మండలం బి. అగ్రహారం గ్రామానికి చెందిన హరిజన హంద్రీ దేవదాసు (37) బైలుప్పల గ్రామానికి చెందిన హరిజన లక్ష్మి (37)తో వివాహేతర సంబంధం కొనసాగించేవాడు. కొంతకాలానికే ఆమెపై అనుమానం పెంచుకున్న దేవదాసు తరచూ గొడవపడేవాడు. 2021 జూన్ 6న బంధువుల పెళ్లికి వెళ్లిన లక్ష్మి ఇంటికి తిరిగి రాకపోవడంతో, జూన్ 13న ఆమె తల్లి కిష్టమ్మ గోనెగండ్ల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు క్రైమ్ నం. 184/2021 కింద మహిళ మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అప్పటి ఎమ్మిగనూరు రూరల్ సర్కిల్ సీఐ మంజునాథ్ ఆధ్వర్యంలో జరిగిన విచారణలో దేవదాసే లక్ష్మిని మోటార్ సైకిల్‌పై తీసుకెళ్లి కసాపురం సమీపంలోని పొలాల్లో గొంతు నులిమి హత్య చేసినట్లు బయటపడింది. అనంతరం మృతదేహాన్ని కాల్చి ఆనవాళ్లు చెరిపేందుకు ప్రయత్నించి, ఆమె ఆభరణాలు అపహరించినట్లు పోలీసులకు తెలిపాడు. ఘటనాస్థలంలో లభించిన ఎముకలను డీఎన్ఏ పరీక్షలకు పంపగా అవి మృతురాలివేనని నిర్ధారణ అయింది. ఫోన్ డేటా సహా సాంకేతిక ఆధారాలను కోర్టులో సమర్పించగా, నేరం రుజువై కోర్టు ముద్దాయికి జీవిత ఖైదు విధించింది. ఈ కేసును పక్కాగా దర్యాప్తు చేసిన అప్పటి సీఐ మంజునాథ్ (ప్రస్తుతం కోసిగి సీఐ)తో పాటు సాక్షులను కోర్టులో హాజరు పరిచిన పోలీసు సిబ్బందిని ఎస్పీ విక్రాంత్ పాటిల్ ప్రత్యేకంగా అభినందించారు.

# రహదారిని కబ్జా నుంచి కాపాడండి

**ఆర్డీవో కు పి జి ఆర్ ఎస్ లో , ప్రజాసంఘాల నాయకులు వినతిపత్రం.**

**ప్రభుత్వ దారులు వాగుల, స్థలాలపై, హైకోర్టు ఆశ్రయంచిన విజయనికేథన్ స్కూల్ పాణ్యం**

**హైకోర్టులో విజయనికేథన్ స్కూల్,వేసిన పిటిషన్ను డిస్పోజ్ చేసిన హైకోర్టు ధర్మాసనం.**




**పాణ్యం,ప్రతినిధి, ఫిబ్రవరి,16,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)** పాణ్యం గ్రామం పుట్టకముందు నుండి ఇక్కడ జుర్రాగు ఏళ్ల తరబడి దీర్ఘకాలంగా ప్రవహిస్తోంది. ఈ వాగు వెంట సుమారు 20 అడుగుల వెడల్పుతో రైతులు పొలాలకు వెళ్లడానికి రహదారి ఉండేది. అలాంటి రహదారి నేడు రైతులకు, కొన్ని కార్పొరేట్ స్కూళ్లకు కబ్జాకు గురై జుర్రాగు కుంచించుకు పోయింది. రహదారి కబ్జాను కాపాడాలని సోమవారం ప్రజాసమస్యల పరిష్కార వేదికలో ఆర్డీవో కు వినతిపత్రం ప్రజా సంఘాల నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాణ్యం మండలంలో గల ఒక ప్రైవేటు విద్యా సంస్థ విజయానికేతన్ స్కూల్ వెనుక భాగంలో ఉన్నటువంటి ప్రభుత్వానికి చెందినజుర్రాగు అనే స్థలము ఆక్రమణకు గురి అయినటువంటి సర్వే నెంబర్ 1200. ఈ కాలువ యొక్క విస్తీర్ణం ఆరు ఏకరములు వెడల్పు దాదాపుగా 100 అడుగులకుగాను 60 అడుగులు కబ్జాకు గురైనది, దీనివల్ల కాలువ యొక్క విస్తీర్ణం తగ్గి ఎప్పుడైనా వరద నీరు వచ్చినపుడు, వర్షాలు ఎక్కువగా కురిసిన విశాలంగా పారే నీరు ఒక్కసారిగా మరొకరి పొలాలలోకి వెళ్లినీరు ప్రవహించటం వలన భూమి కోతకు గురై పంట కుడా నష్ట పోతున్నాము అని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఆర్థికంగా, రాజకీయంగా, బలవంతులు కాబట్టివారిని ఎదుర్కోవటానికిఎవరు సాహసం చేయలేక పోతున్నారు. కాబట్టి ఆర్డీవో రైతులను ఈ కార్పొరేట్ వ్యవస్థ నుండి కాపాడాలని తెలిపారు. సర్వే చేయించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు దేవదత్తు, ఏఐఎఫ్ నాయకులు వెంకటాద్రి, చిరు, శ్రీనివాస్ పాల్గొన్నారు

## మహాశివరాత్రి పండుగ సందర్భంగా ఎద్దులు పోటీలు



**గుత్తి ఫిబ్రవరి 16 (రిపబ్లిక్ న్యూస్)**
అనంతపురం జిల్లా గుత్తి మండలం ఊబిచెర్ల గ్రామం నందు మహా శివరాత్రి పండగ సందర్భంగా గుడిసెమల్లయ్య స్వామి దేవాలయం యందు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తాదులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నదాన కార్యక్రమం నిర్వహించి పండగ సందర్భంగా ఎద్దులు పోటీలు లో గెలుపొందిన మొదటి బహుమతి 20 వేల రెండో బహుమతి 15 వేల మూడవ బహుమతి 10000 వేల నాలుగోవ బహుమతి 5000 వేల ఐదవ బహుమతి 3000 రూపాయలు ఆలయం కమిటీ వారు బహుమతులు అందజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో ముని వరప్రసాద్ శ్రీనివాసులు రామచంద్ర శ్రీనివాసులు నెట్టికంటయ్య వెంకటేష్ చిదంబరం రాజేంద్ర శివ ప్రతాప్ పరశురాం రఘు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## రమణీయంగా గురుజాల లో

# శివరాత్రి బ్రహ్మోత్సవాలు

**-- శ్రీరామలింగేశ్వరస్వామి దర్శనానికి పోటెత్తిన భక్తులు**









**ఎమ్మిగనూరు, (రిపబ్లిక్ న్యూస్)**
తుంగభద్ర నది ఒడ్డున గురుజాల గ్రామంలో వెలసిన శ్రీరామలింగేశ్వరస్వామి వారిని మహాశివరాత్రి సందర్భంగా ఆదివారం భక్తులతోపాటు,ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.దీంతో గురుజాల గ్రామం శివ నామస్మరణతో నిండిపోయింది.ప్రతి సంవత్సరం ఇక్కడ శివరాత్రి సందర్భంగా బ్రహ్మోత్సవాలు ఎంతో వైభవంగా జరుగుతున్నాయి.ఆలయం నందు ఉదయం ధ్వజరోహణ,యాగమంటప ప్రవేశం,గణపతి పూజ,కలశ స్థాపనము,అంకురార్పణము, రాత్రి శివగాణామృతము, రుద్రాభిషేకం,అగ్నిగుండ ప్రవేశము,అర్ధరాత్రి శ్రీపర్వతవర్ధినీ సమేత శ్రీరామలింగేశ్వరస్వామి కళ్యాణోత్సవం,ప్రభోత్సవము పూజలు అర్చకులు హంపి స్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు.పూజా కార్యక్రమల్లో భక్తులు పలు ప్రాంతాలు నుండి పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులు ఎండలో గంటల తరబడి నిలిచిన చల్లువ పందిరి,తాగునీటి సౌకర్యాలు లేకపోవడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు పడరు.దీంతో దేవాదాయ శాఖవారు భక్తులకు కోసం ఏలాంటి ఏర్పాట్లు చేయకపోవడం వల్ల భక్తులు అసంతృప్తి వ్యక్తం చేశారు.స్వామి వారిని దర్శించుకున్న ప్రముఖులు తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కర్ల చంద్రశేఖర్ దంపతులు,మార్కెట్ యార్డ్ చైర్మన్ మల్లయ్య,నందవరం సహకార సోసైటీ చైర్మన్ ధర్మాపురం గోపాల్,బుట్టా ఫౌండేషన్ అధినేత బుట్టా నీలకంఠప్ప,వైసీపీ మండల కన్వీనర్ శివారెడ్డిగౌడ్,వైసీపీ బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి ముగతి విరుపాక్షిరెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్ నజీర్ ఆహ్మద్,ఎమ్మిగనూరు మండల వైసీపీ నేతలు బనవాసి బసిరెడ్డి,తిమ్మాపురం బజారి,అధికారులు,తదితరులు స్వామి వారిని దర్శించి ప్రత్యేక పూజలు చేసి,భక్తులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్నారు.సోమవారం సాయంత్రం స్వామి వారి రథోత్సవం నిర్వహించునున్నట్లు ఆలయ ఈవో రాంప్రసాద్ తెలిపారు.ఎమ్మిగనూరు డిఎస్పీ భార్గవి ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు రూరల్ సిఐ చిరంజీవి,నందవరం ఎస్ఐ తిమ్మారెడ్డి లు గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.కార్యక్రమంలో తెదేపా నేతలు శివారెడ్డి,రామకృష్ణ రెడ్డి,రాజేష్ రెడ్డి,సుధీర్,కిశోర్,జయరాముడు, హనుమంతు,ముగతి భార్గవ్ యాదవ్, సర్పంచి వీరాస్వామి, తదితరుల పాల్గొన్నారు. అలాగే ఈ బ్రహ్మోత్సవాలలో రెండు టెంకాయలు 100 రూపాయలు పెంచేశారు.

# ప్రజా సమస్యలను నాణ్యతతో పరిష్కరించండి

**పీజీఆర్ఎస్‌కు 100 దరఖాస్తులు**

**- రెవెన్యూ క్లినిక్స్ ద్వారా 34 అర్జీలు స్వీకరణ**

**జిల్లా రెవెన్యూ అధికారి డి. రామునాయక్**







**నంద్యాల, బ్యూరోఫిబ్రవరి 16( ప్రజా రిపబ్లిక్ న్యూస్):** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) ద్వారా స్వీకరించిన ప్రతి దరఖాస్తును నిర్ణీత గడువులోగా, నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి డి. రామునాయక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుండి వివిధ సమస్యలపై మొత్తం 100 దరఖాస్తులు స్వీకరించబడినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఉమా మహేశ్వరి తదితర శాఖల అధికారులు పాల్గొని ప్రజల అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా డీఆర్ఓ రామునాయక్ మాట్లాడుతూ, ప్రజల నుండి అందిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత శాఖలకు సరైన విధంగా కేటాయించాలని సూచించారు. నిర్ణీత సేవా ప్రమాణాల గడువు (ఎస్ఎల్ఏ) దాటి పోకుండా సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, పరిష్కరించిన అర్జీలపై అర్జీదారుల సంతృప్తి స్థాయిని కూడా సమీక్షిస్తున్నట్లు తెలిపారు. అలాగే రీఓపెన్ అయ్యే అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి, వాటిని క్షేత్ర స్థాయిలో పరిశీలించి శాశ్వత పరిష్కారం అందించాలన్నారు.రెవెన్యూ క్లినిక్స్ ద్వారా 34 అర్జీల స్వీకరణ భూసంబంధిత సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ క్లినిక్స్‌ను ఏర్పాటు చేసినట్లు డీఆర్ఓ తెలిపారు. ఈ క్లినిక్స్ ద్వారా భూ సమస్యలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగవంతంగా పరిష్కరించే అవకాశం ఉంటుందని చెప్పారు. రెవెన్యూ క్లినిక్స్ ద్వారా మొత్తం 34 దరఖాస్తులు స్వీకరించగా, వాటిలో అడంగల్ సవరణలకు సంబంధించినవి -8, చుక్కల భూముల క్రమబద్ధీకరణ, 22-ఎ భూములకు సంబంధించినవి - -3, అసైన్డ్ భూములు, భూఆక్రమణలకు సంబంధించినవి - 4, రెవెన్యూ కోర్టు విచారణలు, ఆర్ఓఆర్‌కు సంబంధించినవి - 17, సర్వే, రీ-సర్వేకు సంబంధించినవి - 2 అన్ని దరఖాస్తులను ప్రత్యేక శ్రద్ధతో పరిశీలించి, త్వరితగతిన పరిష్కరిస్తామని డిఆర్ఓ స్పష్టం చేశారు.

## శ్రీశైలంలో ప్రశాంతంగా

# మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు

**భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసిన జిల్లా పోలీస్ యంత్రాంగం**

**శివరాత్రి పర్వదినాన సుమారు 1,30,000 పైగా శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారిని దర్శనం చేసుకున్న భక్తులు**

**గత సంవత్సరంతో పోలిస్తే 30 శాతం అధికంగా క్షేత్రానికి తరలివచ్చిన భక్తులు -కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా నిరంతర పర్యవేక్షణ**

**వాహనాల రద్దీని దృష్టిలో ఉంచుకొని ట్రాఫిక్ నిరంతరణకు బ్లూ కోర్ట్స్ వాహనాల వినియోగం**

**బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయడంలో దేవాదాయ, పోలీస్ ,రెవిన్యూ అటవీ శాఖ, మీడియా చేసిన కృషి అభినందనీయం -జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్**





**నంద్యాల క్రైం, ఫిబ్రవరి 16, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లాలోని మహా పుణ్యక్షేత్రమైన శ్రీశైలం నందు జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో ప్రశాంతంగా బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం శ్రీశైల క్షేత్రానికి సుమారు 30 శాతం అధికంగా భక్తులు వచ్చి స్వామి అమ్మవార్లను దర్శించుకోవడం జరిగింది. ఇందుకు అనుగుణంగా దేవాదాయ ,పోలీస్ ,రెవెన్యూ శాఖలతో పాటు అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రశాంత వాతావరణంలో స్వామి అమ్మవార్లను దర్శించుకునేలా ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగింది. బ్రహ్మోత్సవాల ప్రారంభం నుండి అనగా 08/2/2026 నుండి సోమవారం మధ్యాహ్నం 12 గంటల వరకు సుమారు 6,28,472 మంది భక్తులు శ్రీశైల క్షేత్రంను సందర్శించి స్వామి అమ్మవార్లను దర్శించుకోవడం జరిగింది. ఇందులో శివ స్వాములు అధికంగా ఉన్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని బస్సులు కార్లుకు ప్రత్యేక పార్కింగ్ ప్రదేశాలను ఏర్పాటు చేయడం జరిగింది. ప్రతి పార్కింగ్ ప్రదేశంలో వాహనాలు ఒక క్రమపద్ధతిలో నిలుపుకునేలా బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు సులువుగా ముందుకు వెళ్లేలా బ్లూకోర్ట్ మోటార్ సైకిల్ లను 24/7 క్షేత్ర పరిసర ప్రాంతాల్లో తిరిగేలా చర్యలు తీసుకోవడం జరిగింది. శ్రీశైల క్షేత్రంనకు వచ్చే వాహనాల రాకపోకలకు ఎలాంటి అంతరాయం లేకుండా భారీ వాహనాలను ఆత్మకూరు ఆత్మకూరు నుండి నంద్యాల , గిద్దలూరు మీదుగా విజయవాడకు వెళ్ళుటకు అధికారులు ఏర్పాటు చేయడం జరిగింది. క్షేత్రం నందు శాంతిభద్రతల పరిరక్షణ, భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకొని ప్రతిష్ట భద్రతా చర్యలతో పాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి డ్రోన్ కెమెరాలు, సీసీ కెమెరాల సహాయంతో నిరంతరం పర్యవేక్షణ చేయడం జరిగింది. బ్రహ్మోత్సవాలలో అత్యంత ప్రాధాన్యత కలిగిన లింగోద్భవ సమయంలో నిర్వహించే పాగా అలంకరణకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేసి సుమారు 8,000 మంది భక్తులు గుడి లోపలి పరిసరాల్లో కూర్చునే విధంగా ఏర్పాటు చేయడంతో పాటు అంతే కట్టుదిట్టమైన భద్రతతో పాగాలంకరణ అనంతరం వారిని సురక్షితంగా గుడి నిష్క్రమణ మార్గాల ద్వారా బయటకు పంపడం జరిగింది. క్షేత్రానికి వచ్చిన భక్తులు రథోత్సవంలో పాల్గొననున్న సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డ్రోన్ కెమెరాల ద్వారా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయడంలో తోడ్పాటును అందించిన పోలీస్, రెవెన్యూ,దేవాదాయ, అటవీ, ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు వారి సిబ్బందినీ మరివిశేషంగా ప్రచారం చేసేందుకు కృషిచేసిన మీడియా వారిని నంద్యాల జిల్లా ఎస్పీ అభినందించడం జరిగింది.

# మహానందిలో వైభవంగా ప్రారంభమైన అఖిల భారత ఒంగోలు జాతి ఎద్దుల బలప్రదర్శన పోటీలు

## ప్రారంభించిన రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్







**నంద్యాల బ్యూరో ఫిబ్రవరి 16 ( ప్రజా రిపబ్లిక్ న్యూస్):** నంద్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన మహానందిలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన "అఖిల భారత ఒంగోలు జాతి ఎద్దుల బలప్రదర్శన (బండలాగుడు పోటీలు)" ఈరోజు అత్యంత ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ఈ రోజు పవిత్రమైన మహానంది పుణ్యక్షేత్రంలో, శ్రీ కామేశ్వరి దేవి సమేత మహానందీశ్వర స్వామి వారి సన్నిధిలో, మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈ 'అఖిల భారత ఒంగోలు జాతి ఎద్దుల బలప్రదర్శన'ను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. తెలుగు వారి ఆత్మగౌరవానికి ప్రతీక అయిన ఒంగోలు జాతి ఎద్దులు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందాయని. మన రైతు సోదరులు తమ బిడ్డలకంటే మిన్నగా పెంచుకున్న ఈ పశుసంపదను ప్రదర్శించడం, మన సంస్కృతీ సంప్రదాయాలను కాపాడటమే అని అన్నారు. రైతు రాజ్యమైన మన రాష్ట్రంలో వ్యవసాయానికి, పాడి పరిశ్రమకు ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఇటువంటి ఆధ్యాత్మిక, క్రీడా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడం అభినందనీయమని. ఈ బండలాగుడు పోటీలు కేవలం వినోదం కోసం మాత్రమే కాదు, మన రైతుల్లో ఉన్న పట్టుదలను, పౌరుషాన్ని చాటిచెప్పడానికి ఒక వేదిక అని. ఈ పోటీల్లో పాల్గొన్న ప్రతి రైతు సోదరుడికి, వారి ఎద్దులకు నా శుభాకాంక్షలుతెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కేసీ కెనాల్ చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి, మహానంది ఎంపీపీ బుడ్డారెడ్డి యశస్విని , కొట్టాల శివనాగిరెడ్డి, ప్రేమ్ నాథ్ రెడ్డి, రాజేష్, సురేష్, గోస్పాడు మండల కన్వీనర్ తులసిశ్వర్ రెడ్డి, నంద్యాల మండలం టిడిపి కన్వీనర్ మునగాల విశ్వనాథ్ రెడ్డి, షేక్ మొహమ్మద్ రఫీ (మున్నా), నాగేశ్వరరావు, అడ్వకేట్ ఖలీల్, బుగ్గ రాముడు, భారీ సంఖ్యలో రైతులు, భక్తులు , స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ఆర్డీటీ రక్షణ కోసం ఆందోళనలు ఉదృతం చేస్తాం

## 17న కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల ముట్టడి -ఆర్డీటీ అఖిలపక్ష కమిటీ కన్వీనర్ సాకే హరి




**అనంతపురం సంక్షేమం, ఫిబ్రవరి 16,(రిపబ్లిక్ న్యూస్):** ఆర్డీటీ సాధించుకోవడమే లక్ష్యంగా దశల వారి ఉద్యమాలకు సిద్ధం కావాలని ఆర్డటీ అఖిలపక్ష కమిటీ కన్వీనర్ సాకే హరి పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందున్న ఫాదర్ విన్సెంట్ టెర్రర్ విగ్రహం దగ్గర సాకే హరి విలేకరులతో మాట్లాడుతూ

**కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలలో చలనం లేదు**

కేంద్ర ప్రభుత్వం ఆర్డీటీ ఎఫ్ సి ఆర్ఏ రెన్యువల్ అంశంపై నిర్లక్ష్యాన్ని పూర్తిగా తప్పుపట్టారు. ఆర్డీటీని కాపాడుకోవడం లక్ష్యంగా మంగళవారం కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల ముట్టడిని విజయవంతం చేయాడానికి ఉదయం 10 గంటలకు క్లాక్ టవర్ సెంటర్ కి కుల,మత పార్టీలకతీతంగా ఐక్యంగా ముందుకు రావాలని కోరారు. ఉమ్మడి జిల్లాతో పాటు కర్నూల్, తెలంగాణ రాష్ట్రంలో పేద ప్రజలకు అన్ని రంగాల్లోనూ సేవలు చేయడంతో ఎంతో అభివృద్ధి చెందారన్నారు. ముఖ్యంగా వైద్యం,విద్య సేవలు మరువలేమన్నారు. ఎఫ్ సి ఆర్ ఏ రిజిస్ట్రేషన్ చేయాలని ఇప్పటికే కుల,ప్రజా సంఘాలు రాజకీయ,వామ పక్ష పార్టీలు ప్రజాస్వామిక అభ్యుదయవాదులు ఆర్డిటి అభిమానులు వివిధ రకాలుగా పోరాటాలు చేశారని అయినప్పటికీ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలలో చలనం లేకపోయిందన్నారు. ఆర్డీటీని దూరం చేస్తే పేద ప్రజల్లో ఉద్యమ తీవ్రత పెరిగి కూటమి ప్రభుత్వంపై తీవ్ర అసంతృప్తి కలుగుతుందన్నారు. ఇప్పటికే ఆర్డీటీ లేకుండా చేస్తున్నారని ప్రజల్లో ఆందోళన వ్యతిరేకత వ్యక్తపరుస్తున్నారు. ఆర్డీటీ ఎఫ్ సి ఆర్ ఏ వెంటనే రెన్యువల్ చేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మాట నిలబెట్టుకోలేకపోతే అనేక నష్టాలు చవి చూస్తారన్నారు.

కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు సుగమంచి శ్రీనివాసులు, ఐఐఎం భాష,బేడ బుడగ జంగం శిరీషాల అంజి,దివ్యాంగుల హక్కుల పోరాట సమితి హరినాథ్ రెడ్డి,సంపత్ కుమార్,నవయువ సమాఖ్య విశ్వనాథ్,రాయలసీమ విద్యావంతులు వేదిక వెంకటేష్,గ్రామీణ పేదల సంఘం ఓబులేసు జేఏసీ నాయకులు ఓబులేసు, సూర్యనారాయణ, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్







**అనంతపురం కలెక్టరేట్, ఫిబ్రవరి 16,(రిపబ్లిక్ న్యూస్):** నేడు నిర్వహించే జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ఈ కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం (నేషనల్ డీ వార్మింగ్ డే) నిర్వహణపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. అనంతరం జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం నిర్వహణకు సంబంధించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.

**విద్యార్థినీ విద్యార్థులు ఆరోగ్యవంతంగా ఉండడం కోసం**

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలకు చదువుతోపాటు మంచి ఆరోగ్యం కూడా చాలా అవసరం అని, విద్యార్థినీ విద్యార్థులు ఆరోగ్యవంతంగా ఉండడం కొరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 17, 24న చేపట్టిన జాతీయ నులిపురుగుల నిర్మూలనా కార్యక్రమమును జిల్లా వ్యాప్తంగా విజయవంతం చేయాలన్నారు. జిల్లాలో 1 – 19 ఏళ్ల మధ్యనున్న 5,99,852 మంది చిన్నారులకి ఆల్బెండజోల్ మాత్రలను అందించాలన్నారు. జిల్లాలోని అంగన్వాడీ, ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, బడి బయటి పిల్లలు, బడి బయట కౌమార దశలో పిల్లలు, ఐటిఐ, పాలిటెక్నిక్, ఒకేషనల్, నర్సింగ్, డిగ్రీ ప్రభుత్వ మరియు ప్రైవేటు సంస్థలు, సంక్షేమ హాస్టళ్లు, గురుకుల పాఠశాలలోని వారు అందరికీ ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయాలని, ఇందుకు అనుగుణంగా ప్రణాళికా బద్ధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా విద్యా శాఖ అధికారి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి, డివిఈఓ, డిఎంహెచ్ఓ, తదితర సంబంధిత అధికారులను అప్రమత్తంగా ఈ కార్యక్రమాన్ని అమలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేసే కార్యక్రమం ముందస్తుగా అందేలా చూడాలని, అలాగే జిల్లాలో ఈనెల 17వ తేదీన అన్ని పాఠశాలలు ఇంటర్మీడియట్ ఒకేషనల్ అంగన్వాడి తదితర కేంద్రాల్లో ఆల్బెండజోల్ మాత్రలను పిల్లలకు భోజనం చేసిన తర్వాత 1-2 సం.లోపు పిల్లలకు చప్పరించే ఆల్బెండజోల్ 400 ఎం.జి మాత్రలో సగం, 2-19 సం. ల లోపు వారికి మింగించాలన్నారు.

**పిల్లల రోగ నిరోధక శక్తి పెంపొందాలి**

పిల్లలు మంచిగా చదువుకొని ఉన్నత స్థాయికి రావాలంటే ఆరోగ్యం కూడా చాలా అవసరమన్నారు. నులిపురుగుల బారిన పడకుండా శారీరక, మానసిక ఆరోగ్యం, రోగ నిరోధక శక్తి పెంపొందాలన్నా పిల్లలు ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలన్నారు. నులిపురుగులు పిల్లల ఎదుగుదల మీద తీవ్రమైన ప్రభావం చూపుతాయని, దీని వల్ల పోషకాహార లోపం ఏర్పడుతుందని, అంతేకాకుండా రక్తహీనత, ఆకలి లేకపోవడం, అలసట, కడుపునొప్పి, వికారం విరోచనాలు, బరువు తగ్గడం వంటి అనారోగ్య సమస్యలు ఏర్పడతాయన్నారు. ఇలాంటి పరిస్థితులను పిల్లలకు దూరం చేసి నులిపురుగులను నిర్మూలించి మంచి ఆరోగ్యంగా ఉండేందుకు అల్బెండజోల్ మాత్రలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. 2 సం.పైన నుండి 19 సంవత్సరాల పిల్లలు, కిశోర బాలలకు 400 ఎం.జి. మాత్రలు, 1 నుండి 2 సంవత్సరాల పిల్లలకు సగం మాత్ర అనగా 200 ఎం.జి ట్యాబ్లెట్ భోజనం చేసిన తరువాత చప్పరించి మింగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

**సంక్షేమ హాస్టళ్లకు ఉచితంగా అందేలా చర్యలు**

జిల్లా వ్యాప్తంగా పిల్లలు, కిషోర బాలల కడుపులో నులి పురుగులు నిర్మూలించడానికి ఉచితంగా ఆల్బెండజోల్ 400 మిల్లీగ్రాముల చప్పరించే మాత్రలను సంబంధిత విద్యా సంస్థలకు ముందస్తుగా అందేలా చర్యలు తీసుకావాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. ఈ మాత్రలను అన్ని మహిళా శిశు సంక్షేమ శాఖ అంగన్వాడీ కేంద్రాలకు, ప్రభుత్వ ప్రైవేట్ విద్యా సంస్థలు, కళాశాలలు, సంక్షేమ హాస్టళ్ల తదితర విద్యా సంస్థలకు ఉచితంగా అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. తద్వారా నులిపురుగుల సంక్రమణను సులభంగా నిర్మూలించ వచ్చునని పేర్కొన్నారు. 1-2 సం.ల పిల్లలకు సగం మాత్ర 200 ఎంజి, 2 సం. పై బడి 19సం.ల పిల్లలకు 400ఎంజి ఒక మాత్ర చప్పరిస్తూ మింగించాలని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వైద్య అధికారులు, మండల పరిధిలో మండల విద్యా శాఖాధికారులు, ఆశా, అంగన్వాడీ కార్యకర్తలు పర్యవేక్షించాలని, సంబంధిత శాఖల జిల్లా అధికారులు ఈ కార్యక్రమం పకడ్బందీగా జరిగేలా చూడాలని తెలిపారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం రోజున ఏదేని కారణం చేత డీ-వార్మింగ్ చేయబడని పిల్లలకు మరలా ఫిబ్రవరి 24న మాప్ అప్ రోజున ఆల్బెండజోల్ మాత్రను చప్పరించి మింగేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను, వైద్యశాఖ అధికారులను ఆదేశించారు.

**వివిధ ఉన్నతాధికారులు, అధికారులు**

ఈ సమావేశంలో డిఆర్ఓ మలోల, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.ఈబి.దేవి, ఐడిఎస్పీ నోడల్ ఆఫీసర్ డా.సురేంద్రరెడ్డి, ఆర్బీఎస్కె నోడల్ అధికారి డా.విష్ణుమూర్తి, డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం ఆఫీసర్ ఆర్బీఎస్కె రజిత, పశుసంవర్ధక శాఖ జెడి ప్రేమ్ చంద్, నగర పాలక సంస్థ కమిషనర్ జశ్వంత్ రావు, డిఎంఓ ఓబులు, డిఈఓ ప్రసాద్ బాబు, ఇంటర్మీడియట్ కన్వీనర్, జిల్లా పరీక్షల నిర్వహణ కమిటి, ప్రాంతీయ పర్యవేక్షణాధికారి యం.వెంకటరమణ నాయక్, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ బుగ్గ రామేశ్వరం బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్నదాన కార్యక్రమం

## భక్తులు భోజనం చేసిన తర్వాత అక్కడే ప్లేట్ కడుక్కోవాలి అక్కడే నీళ్లు తాగాలి అదికూడా ప్లేట్లోనే తాగాలి గ్లాస్ లో ఉండవు దీనిపై భక్తులు చాలా ఇబ్బందులు పడుతున్నారు







**ఓర్వకల్లు ప్రతినిధి, ఫిబ్రవరి 16,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)** ఓర్వకల్లు మండలం కాల్వబుగ్గ గ్రామం లో శ్రీ శ్రీ కాల్వబుగ్గ రామేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు వచ్చిన భక్తులకు భోజన సౌకర్యం బాగానే ఉంది కానీ భోజనం చేసిన తర్వాత ప్లేట్లు అక్కడే అయితే కడిగాలో అక్కడే నీళ్లు తాగి పరిస్థితి నెలకొంది భక్తులకు అక్కడే నీళ్లు తాగాలి అది చాలా ఇబ్బందికరంగా ఉంది, భక్తులకు దయచేసి దీనిపై బుగ్గ రామేశ్వర స్వామికి సంబంధించిన అధికారులు ప్లేట్లు కడగడానికి ఒకచోట నీళ్లు త్రాగడానికి ఇంకోచోట అంటే పక్కన పెట్టవలసిందిగా భక్తులు కోరుకుంటున్నారు ఎందుకంటే అక్కడే ప్లేట్ తీసుకోవాలి అక్కడే ప్లేట్ కడుక్కోవాలి భోజనం పెట్టించుకుని భక్తులు మళ్లీ అక్కడికే వెళ్లి భోజనం చేసిన తర్వాత ప్లేటు అక్కడే కడుగుతున్నారు మరి అక్కడే ఒకటే కులాయి ఉండడంతో భక్తులకు చాలా ఇబ్బందికరంగా ఉంది దయచేసి మరొకకులై పక్కన వేయించి భక్తులకు ఇబ్బంది కలగకుండా కొంత ఒక ఐదు అడుగుల దూరంలో కలెక్షన్ ఇస్తే భక్తులు తిన్న ప్లేట్లని అక్కడ కడిగి ఇంకో కుళాయి దగ్గరికి వచ్చి నీరు త్రాగడానికి ఇబ్బంది లేకుండా ఉంటుంది దయచేసి ఆలయ కమిటీకి సంబంధించిన అధికారులు ఒకసారి భక్తులను దృష్టిలో పెట్టుకుని వారికి ఇబ్బంది కలగకుండా భక్తులకు ఏర్పాటు చేయవలసిందిగా అక్కడ భోజనం చేసి ప్లేట్లు కడుగుతూ నీళ్లు తాగుతున్న భక్తులు కోరుచున్నారు దీనిపై ఆలయ కమిటీకి సంబంధించిన అధికారులు చేయవలసిందిగా భక్తులు కోరడం జరుగుతుంది దయచేసి దీన్ని దృష్టిలో పెట్టుకొని ఆలయ కమిటీ ఇంకో కుళాయి వేసి భక్తులకు ఇబ్బంది కలగకుండా జరుపగలరని భక్తులు కోరుచున్నారు కనీసం భక్తులు భోజనం చేసిన తర్వాత కూడా వాళ్లు నీళ్లు తాగడానికి కూడా అక్కడ గ్లాసులు కూడా లేవు వాళ్లు భోజనం చేసిన ప్లేట్ ని కడుక్కొని ప్లేట్లోనే నీళ్లు తాగవలసిన పరిస్థితి నెలకుంది దీనిపై ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాల్సిందిగా భక్తులు కోరుచున్నారు

# వైభవంగా శ్రీ తిమ్మప్ప తాత రథోత్సవం.



**మంత్రాలయం, ఫిబ్రవరి, 16,(రిపబ్లిక్ న్యూస్) :** మంత్రాలయం మండల పరిధిలోని రచ్చుమర్రి గ్రామంలో శ్రీ తిమ్మప్ప తాత రథోత్సవం వైభవంగా జరిగింది. సోమవారం ముందుగా శ్రీ తిమ్మప్ప స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు నైవేద్యాల సమర్పించి మొక్కలు తీర్చుకున్నారు. అనంతరం రథోత్సవం నుంచి పూజలు నిర్వహించి అశేష జనుల మధ్య మంగళ వాయిద్యాలు డప్పులు బీరప్ప డోళ్లతో, ఊరేగించారు. ఎలాంటి అవాంచనియా సంఘటనలు జరగకుండా ఏఎస్ఐ వెంకటేశ్వర ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, నరసింహులు, పోలీశివ,పోలీవీరేష్, హనుమంతు,శివ, నరసింహులు, హనుమంతు, తిమ్మప్ప, శ్రీనివాసులు, రోగప్ప, బొజ్జప్ప, మేకల నారాయణ, నాగేష్, నర్సిరెడ్డి,లక్ష్మయ్య,, జెట్టి వీరేష్ తదితరులు పాల్గొన్నారు

# వైభవంగా శ్రీ రామలింగేశ్వరుని రథోత్సవం



**ఎమ్మిగనూరు, ఫిబ్రవరి16(రిపబ్లిక్ న్యూస్)**మండల పరిధిలోని గురుజాల గ్రామంలో వెలసిన శ్రీరామలింగేశ్వరస్వామి వారి రథోత్సవం అంగరంగవైభవంగా సాగింది. మహాశివరాత్రి సందర్భంగా ప్రతి సంవత్సరం శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయం నందు ఎంతో వైభవంగా ఉత్సవాలు నాలుగు రోజుల పాటు నిర్వహిస్తారు. సోమవారం ఉదయం స్వామి వారికి పూజలు చేసి సాయంత్రం భక్తుల మధ్య అంగరంగవైభవంగా శ్రీరామలింగేశ్వరస్వామి మహా రథోత్సవం కార్యక్రమం చేపట్టారు. ముఖ్య అతిథి గా పాల్గొన్న ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరెడ్డి ముందుగా స్వామి వారి ఆలయం లో పూజలు చేసి,రథోత్సవం లో పాల్గొన్నారు. ఎమ్మెల్యే కు ఆలయ ఇఓ రాంప్రసాద్,అర్చకులు హంపిస్వామి ఘనంగా స్వాగతం పలికారు. అలాగే ఎమ్మిగనూరు నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి రాజీవ్ రెడ్డి స్వామివారిని దర్శించి రథోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసులు,డిప్యూటీ తహసీల్దార్ మహేష్, డిప్యూటీ ఎంపీడీఓ సందీప్,తెదేపా నేతలు శివారెడ్డి,రామకృష్ణ రెడ్డి,రాజేశ్వరరెడ్డి,మార్కెట్ యార్డ్ చైర్మన్ మల్లయ్య, సహకార సొసైటీ చైర్మన్ ధర్మాపురం గోపాల్,తెదేపా మండల కన్వీనర్ కాశీంవలి,మాజీ జడ్పీటీసీ సభ్యులు ఈరన్నగౌడ్,సోమలగూడూరు వెంకట్రామిరెడ్డి,రైస్ మిల్ల నారాయణ రెడ్డి,నాగలదిన్నె జబ్బార్,సుధీర్,కిశోర్, బ్రహ్మానందరెడ్డి,మిట్టసోమాపురం వీరేష్,పెద్దకొత్తిలి ఆదిశేషు,నదికైరవాడి వీరేష్,పేటా శామ్యూల్,గురుజాల జయరాముడు,హనుమంతు,వైసిపి నేతలు కెఆర్ లక్ష్మీకాంత్ రెడ్డి, గడ్డం నారాయణరెడ్డి,నాగలదిన్నె రాజేష్ శెట్టి, నాగప్ప,రంగారెడ్డి,సర్పంచి వీరస్వామి,నరసింహరెడ్డి,రాజారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



రిపబ్లిక్

మంగళవారం17 ఫిబ్రవరి 2026

## పార్వతీ పరమేశ్వర కళ్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే బుసినే వీరుపాక్షి







**చిప్పగిరి, జనవరి, 16,( రిపబ్లిక్ న్యూస్)** చిప్పగిరి మండల కేంద్రంలో శ్రీ భోగలింగేశ్వర స్వామి దేవాలయం నందు మహా శివరాత్రి సందర్భంగా సోమవారం శ్రీ పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి , సతీమణి బుసినే రామాంజినమ్మ తనయుడు, యువనేత రాష్ట్ర యువజన విభాగం సెక్రటరీ బుసినే చంద్రశేఖర్ పాల్గొన్నారు అనంతరం స్వామి వారిని దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకోవడం జరిగింది, ఆలయ అర్చకులు ఎమ్మెల్యే దంపతులకు తీర్థ ప్రసాదాలు అందించారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బంటనహాళ్ -గుంతకల్లు రోడ్డు నిధులు మంజూరు గ్రామ ప్రజలు ఎమ్మెల్యే కు ఘన సన్మానం .



**చిప్పగిరి,ఫిబ్రవరి, 16,( రిపబ్లిక్ న్యూస్ )**బంటనహాళ్ గ్రామ అభివృద్ధికి ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ గుంతకల్లు నియోజకవర్గ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరోసారి తన కట్టుబాటును చాటుకున్నారు, బంటనహాళ్గుంతకల్లు రహదారి నిర్మాణానికి రూ. 4.3 కోట్ల నిధులు మంజూరు చేయించడంతో పాటు హెచ్ ఎం ఎస్ ఎస్ బ్రిడ్జ్ పనులకు కూడా ఆమోదం సాధించడంతో గ్రామ ప్రజల్లో ఆనందం వ్యక్తమవుతోంది,రాజకీయంగా నన్ను నిలబెట్టింది బంటనహాళ్ ప్రజలే అని ఆ గ్రామ అభివృద్ధి నా ధర్మం. రూ. 4.3 కోట్ల రోడ్డు మరియు హెచ్ ఎన్ ఎస్ ఎస్ బ్రిడ్జ్ మంజూరు చేయించి నా మాటను నిలబెట్టుకున్నాను అని పేర్కొన్నారు.ఈ ప్రాజెక్టులు పూర్తయిన తరువాత గ్రామ ప్రజలకు రాకపోకలు మరింత సులభమవుతాయి. విద్యార్థులు, రైతులు, వ్యాపారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తొలగిపోతాయి. ముఖ్యంగా వర్షాకాలంలో వచ్చే సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించనుంది

రోడ్డు మరియు బ్రిడ్జ్ నిధుల మంజూరుపై ఆనందం వ్యక్తం చేస్తూ బంటనహాళ్ గ్రామ ప్రజలు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఘనంగా సన్మానించారు. గ్రామ పెద్దలు, యువత కలిసి అభినందనలు తెలిపారు.

## శివనందిలో హోరాహోరీగా రాష్ట్ర స్థాయి బండలాగుడు పోటీలు




**బండి ఆత్మకూరు, ఫిబ్రవరి 16,( రిపబ్లిక్ న్యూస్):-** ప్రసిద్ధిగాంచిన నవనందుల్లో ప్రత్యేకమైన శ్రీ శివ నందీశ్వర క్షేత్రంలో రాష్ట్ర స్థాయి ఎద్దుల బలప్రదర్శన పోటీలు నిర్వహించారు.మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక టిడిపి శ్రేణులు రైతు సంబరాలు నిర్వహించారు. గ్రామ టిడిపి సీనియర్ నాయకులు మద్దిగారి బలరాముడు, కడమల కాల్వ గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, దాతల సహకారంతో రాష్ట్రస్థాయిలో నాలుగు పళ్ళ విభాగం ఎద్దుల బలప్రదర్శన పోటీలు సోమవారం నిర్వహించారు. ఈ పోటీలను రైతు సంబరాల కమిటీ నిర్వాహకులు, స్థానిక టిడిపి నాయకులు మద్ది గారి భూపాల్ ప్రారంభించారు. ఆయనతో పాటు ఆలయ చైర్మన్ మద్దిగారి పుష్పరాజ్,మద్దిగారి చిన్న పాపయ్య,మద్దిగారి మల్లికార్జున,కర్నాటి సుబ్బ లక్ష్మయ్యలు పాల్గొన్నారు. ఈ పోటీలు ఆద్యంతం రైతుల హర్షద్వానాలు, కేరింతల మధ్య రసవత్తరంగా సాగాయి. ఈ పోటీల్లో పాల్గొని విజయం సాధించిన వృషభరాజముల యజమానులకు నిర్వాహకులు నగదు బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి నిర్వాహకులు అభినందనలు తెలియజేశారు.

## విఆర్ఓలపై పని భారం తగ్గించాలనీ నిరసన




**బండి ఆత్మకూరు ఫిబ్రవరి 16 ( రిపబ్లిక్ న్యూస్) :** ప్రభుత్వం చేపడుతున్న వివిధ సర్వేలతో పని వత్తిడి పెరుగుతోందని వీఆర్వోలు నిరసన చేపట్టారు. తమకు పని భారం తగ్గించాలని కోరుతూ బండిఆత్మకూరు తహాశీల్దారు కార్యాలయం ఎదుట నల్ల బ్యాడ్జీలు ధరించి విఆర్వోలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ సచివాలయం ద్వారా చేపడుతున్న వివిధ సర్వేలతో పాటు తమ శాఖకు సంబంధించిన పనులు నిర్వహించడం భారమవుతుందన్నారు. నిర్దిష్ట విధానం లేని జాబ్ చార్ట్ తో వీఆర్వోలు మానసిక ఒత్తిడికి గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. రీ సర్వే జరిగిన గ్రామాల్లో తప్పులు సవరించి పట్టాదారు పాసు పుస్తకాలు జారీ చేయడానికి వీఆర్ఓలకు సమయమివ్వాలని విన్నవించారు.వీఆర్వోల పై పని భారం తగ్గించాలని నాయకత్వం పిలుపుమేరకు నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేస్తూన్నట్లు వారు వివరించారు. సమస్యలు పరిష్కరించని ఎడల భవిష్యత్తులో నిరసనలు మరింత ఉధృతం చేస్తామని వారు తెలిపారు.అనంతరం తహాశీల్దార్ పద్మావతికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో విఆర్ఓలు అబ్దుల్ కలాం, నాగేశ్వర రావు,తిరుపాలయ్య,నాగార్జున,ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి పండుగ వేడుకల్లో భాగంగా

# కుందన గుర్తి గ్రామంలో రథోత్సవం





**చిప్పగిరి, ఫిబ్రవరి, 16, (రిపబ్లికన్ న్యూస్)**

మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరిం చుకుని మండల పరిధిలోని కుందనగుర్తి గ్రామంలో వెలసిన శ్రీ శివలింగారుడా స్వామి దేవాలయానికి భక్తులు పెద్ద ఎత్తున పోటెత్తారు. జగములను ఏలే జంగమ దేవుడు, తినేత్రుడు, లింగాకార రూపుడైన శివునికి దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఓం నమఃశివాయ, హరహర మహాదేవ శంభో శంకర అంటూ భక్తి పారవశ్యంలో భక్తులు పాల్గొన్నారు. ఇందులో భాగంగా గ్రామంలో శివుని చిత్రపటం తో పాటు శివలింగారుడా స్వామి విగ్రహాన్ని ఉత్సవంలో నెలకొల్పి, మేళతాళాలతో భారీగా భక్తులు పాల్గొని,గ్రామ పురవీధుల్లో ఉత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మహాశివరాత్రి ఎలా ప్రారంభమైంది,హిందువులు, ముఖ్యంగా శివ భక్తులుఅత్యంత జరుపుకునే భక్తిశ్రద్ధలతోపండగ మహా శివరాత్రి అన్నారు. ఆ మహాశివుడికి అత్యంత ప్రీతికరమైనరోజు కూడా మహా శివరాత్రిఅని పురాణాలు చెబుతున్నాయని,మహా శివరాత్రికి ఎన్నో ప్రాధాన్యతలు, ప్రత్యేకతలు ఉన్నాయని పురాణాలు స్పష్టం చేస్తున్నాయన్నారు. పురాణాల ప్రకారం శివుడు తాను గరళం మింగి మానవాళిని కాపాడిన రోజు మహా శివరాత్రి అని చెబుతుంటారు.శివరాత్రి రోజున ఉపవాసం ఉండి, రాత్రి మొత్తం జాగారం చేస్తే పుణ్యం, మోక్షం లభిస్తుందని వేదాలు చెబుతున్నాయి. మహా శివరాత్రి రోజు భక్తులు శివాలయానికి వెళ్లి శివుడిని దర్శించుకుని, పూలు, ఫలాలతో శివలింగాన్ని పూజిస్తే పరమశివుడి కటాక్షం లభిస్తుందనేది శివ భక్తుల బలమైన విశ్వాసం. శివుడు. భోళా శంకరుడు అని ఆయనికి పత్రం, పుష్పం, ఫలం, తోయం వీటిలో ఏది సమర్పించినా స్వీకరిస్తాడన్నరు. భక్తి శ్రద్ధలతో తనను కొలిచే భక్తులను అనుగ్రహిస్తాడని, మహాశివరాత్రి పర్వదినం ఏటేటా వస్తూనే ఉంటుంది. మనలో నిద్రాణమైన భక్తిని జాగృతం చేస్తూనే ఉంటుందనీ తెలిపారు.అమృతం కోసం దేవదానవులు క్షీరసాగర మథనం చేశారు. అప్పుడు అమృతం కంటే ముందు హాలాహలం పుట్టింది. హాలాహలాన్ని అలాగే విడిచిపెట్టేస్తే అది ముల్లోకాలనూ దహించేసే ప్రమాదం ఉండటంతో దేవదానవులందరూ భయాందోళన చెందారు. హాలాహలం బారి నుంచి లోకాలను రక్షించాలంటూ మహాదేవుడైన శంకరుడిని శరణు వేడారు అని,లోక రక్షణ కోసం ఆ గరళాన్ని తానే మింగి గొంతులో బంధించి అలా గరళకంఠుడయ్యాడు. హాలాహల ప్రభావానికి శివుడి కంఠం కమిలి, నీలంగా మారడంతో నీలకంఠుడిగా పేరుపొందాడు. గరళాన్ని గొంతులో బంధించడం వల్ల అది శివునిలో విపరీతమైన తాపాన్ని పుట్టించసాగింది. ఆ తాపాన్ని తగ్గించుకోవడానికి క్షీరసాగర మథనంలో పుట్టిన చంద్రుడిని తలపై ఉంచుకున్నాడనీ తెలిపారు. నిరంతర తాపోపశమనం కోసం గంగను కూడా నెత్తిన పెట్టుకున్నాడు. శివుడిని హాలాహల తాపం ఇబ్బంది పెడుతూనే ఉంటుందట. అందుకే భక్తులు నిత్యం శివలింగానికి అభిషేకం చేస్తూ ఉంటారు.ఇదంతా మహాశివరాత్రి పర్వదినానికి గల పౌరాణిక నేపథ్యం.నిజానికి శివారాధన పురాణాలకు ముందు నుంచే ఉనికిలో ఉందన్నారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ మండల కన్వీనర్ కొండా పురుషోత్తం, సీఐ రవిశంకర్ రెడ్డి, ఎస్సై సివి నరసింహులు, పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## విజేతలుగా రంకలేసిన కడప జిల్లా వృషభాలు






**బండి ఆత్మకూరు, ఫిబ్రవరి 16,( రిపబ్లిక్ న్యూస్):-** ప్రసిద్ధిగాంచిన నవనందుల్లో ప్రత్యేకమైన శ్రీ విష్ణు నందీశ్వర క్షేత్రం (కృష్ణ నంది) లో రాష్ట్ర స్థాయి ఎద్దుల బలప్రదర్శన పోటీలో కడప జిల్లాకు చెందిన వృషభాలు విజేతలుగా రంకేలేశాయి. మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో కృష్ణ నంది క్షేత్రంలో టిడిపి శ్రేణులు రాష్ట్రస్థాయిలో నాలుగు పళ్ళ విభాగం ఎద్దుల బలప్రదర్శన పోటీలు సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ముమ్మడి నాగ కృష్ణారెడ్డి రైతు సంబరాల కమిటీ నిర్వాహకులు అయినటువంటి శ్రీశైలం ట్రస్ట్ బోర్డు సభ్యులు డాక్టర్ చిట్టి బోట్ల భరద్వాజ శర్మ, వెంగళరెడ్డిపేట తెలుగుదేశం నాయకులు వెంకటాపురం శ్రీనివాసులు, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి కొండమల చలమయ్య, తోట శ్రీనివాసులు, వి.రామకృష్ణ, బి.కోడూరు గ్రామ టిడిపి అధ్యక్షుడు వడ్డే బాలుడులతో కోటి కలిసి పోటీలను ప్రారంభించారు. రైతుల హర్షద్వానాలు కేరింతల మధ్య హోరాహోరీగా సాగిన ఎద్దుల బల ప్రదర్శన పోటీల్లో కడప జిల్లా చిపాడు, దాసరి పల్లెకు భోగిరెడ్డి వీరతేజారెడ్డి, బోగాది రాఘవయ్య వృషభాలు విజయం సాధించాయి. గడివేముల మండలం పెసర వాయి గ్రామానికి చెందిన గిత్త నాగేశ్వరరావు వృషభలు ద్వితీయ స్థానం దక్కించుకున్నాయి. నంద్యాల మండలం కానాల గ్రామానికి చెందిన గుత్తి దస్తగీరమ్మ వృషభాలు మూడో స్థానం, ఓర్వకల్లు మండలం బాపనపల్లికి చెందిన ముళ్ళ హుస్సేన్ భాష వృషభలు నాలుగో స్థానం, చాగలమర్రికి చెందిన గాడి దాదా పీర్ వృషభలు ఐదవ స్థానంలో నిలిచాయి. గెలుపొందిన విజేతలకు నిర్వాహకులు నగదు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి నిర్వాహకులు అభినందనలు తెలియజేశారు.

## పాత్రికేయుడు మాదాల శ్రీనివాసులు అకాల మరణం

# జర్నలిస్టు సమాజానికి తీరని లోటు

### యు.జె.యఫ్ గౌరవాధ్యక్షులు పి. యూసుఫ్ ఖాన్ ఆవేదన ఘనంగా సంతాప సభ





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఫిబ్రవరి 16)**

నంద్యాల జిల్లాకు చెందిన సీనియర్ పాత్రికేయుడు మాదాల శ్రీనివాసులు అకాల మరణం జర్నలిస్టు సమాజానికి తీరని లోటు అని యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం (యు.జె.యఫ్) గౌరవాధ్యక్షులు పి. యూసుఫ్ ఖాన్ తెలిపారు. సోమవారం నగరంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయం సమీపంలోని సమాచారశాఖ భవన్ ప్రాంగణంలో యు.జె.యఫ్ జిల్లా అధ్యక్షుడు గిలిగిత్త విజయ్ కుమార్, కార్యదర్శి యు. రాజశేఖర్ ఆధ్వర్యంలో మాదాల శ్రీనివాసులకు సంతాప సభ నిర్వహించారు.

జిల్లా అధ్యక్షులు గిలిగిత్త విజయకుమార్ మాట్లాడుతూ 35 సంవత్సరాలు నిరంతరంగా వార్తలను సేకరిస్తూ తన జీవితంలో సగభాగం సమాజానికి వారధిగా ఉంటూ ఎన్నో అమూల్యమైన వార్తలు సేకరించిన మాదాల శ్రీనివాసులు అకాల మరణం చెందడం జర్నలిస్టు లోకానికి తీరని లోటు అని ఆయన వ్యక్తం చేశారు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు వారి ఆత్మకు శాంతి కలగాలని ఘన నివాళులు అర్పించారు

ఈ కార్యక్రమానికి యు.జె.యఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు నీలం సత్యనారాయణ, గౌరవాధ్యక్షుడు పి. యూసుఫ్ ఖాన్, సభ్యుడు వి. విజయ్ కుమార్, రాయలసీమ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ వ్యవస్థాపక అధ్యక్షుడు సత్యన్న తదితరులు హాజరయ్యారు. ముందుగా మాదాల శ్రీనివాసుల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం నాయకులు మాట్లాడుతూ మాదాల శ్రీనివాసులు 1992 సంవత్సరం నుంచి ప్రజాశక్తి సంస్థలో పాత్రికేయుడిగా సేవలందిస్తున్నారని పేర్కొన్నారు. తోటి జర్నలిస్టులతో కలిసిమెలిసి జీవించే మంచి వ్యక్తిగా ఆయనకు గుర్తింపు ఉందన్నారు. గత నెల 29న గుండెపోటుకు గురైన ఆయన నంద్యాల, హైదరాబాద్ ఆసుపత్రుల్లో చికిత్స పొందినా కోలుకోలేక ఈ నెల 15న కన్నుమూశారని తెలిపారు.ఆయన మరణ వార్తతో కర్నూలు, నంద్యాల జిల్లాల జర్నలిస్టు వర్గాలు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యాయని పేర్కొన్నారు. మాదాల శ్రీనివాసుల కుటుంబ సభ్యులకు యు.జె.యఫ్ తరపున ప్రగాఢ సానుభూతి తెలిపారు.

అదేవిధంగా 60 సంవత్సరాలు పూర్తి చేసుకున్న వర్కింగ్ జర్నలిస్టులకు ప్రభుత్వం ప్రత్యేక పింఛన్ పథకం అమలు చేసి వారి కుటుంబాలకు భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఎస్. గంగాధర్, నగర కమిటీ సభ్యులు జయరాజు, రామాంజినేయులు తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.

## పంచభూతాల సాక్షిగా ఆదిదంపతుల కళ్యాణ మహోత్సవం

### కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న భక్తులు

### ఓంకారంలో నంది వాహన సేవ



**బండి ఆత్మకూరు, ఫిబ్రవరి 16, (రిపబ్లిక్ న్యూస్ ):-** మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని పార్వతీ, పరమేశ్వరులు సకల దేవతల సాక్షిగా ఒకటయ్యారు. మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని బండి ఆత్మకూరు మండలంలోని అతి పురాతన శైవ క్షేత్రాలైన ఓంకారం, శ్రీవిష్ణునందీశ్వర క్షేత్రం, శ్రీశివ నందీశ్వర క్షేత్రం, శ్రీ గుండ్ల బ్రహ్మేశ్వర క్షేత్రాలు మహాశివరాత్రి శోభ సంతరించుకున్నాయి. ఇందులో భాగంగా సోమవారం వేకువ జామున ఆదిదంపతుల కళ్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది. ఓంకార క్షేత్రంలో కళ్యాణ మహోత్సవంలో భాగంగా ఆలయ చైర్మెన్ అల్లే చెన్నారెడ్డి,ఆలయ కార్య నిర్వహణ అధికారి నాగప్రసాద్ ఆధ్వర్యంలో అర్చకులు చక్రపాణి, మృగపాని సిద్దేశ్వర స్వామి వారిని పట్టు వస్త్రాలతో శ్రీ సిద్దేశ్వర స్వామి వారిని పెళ్లి కుమాడిగా అలంకరణ చేశారు. శ్రీ ఉమాదేవి అమ్మవారికి నూతన వస్త్రాలతో పాటు నుదుట తిలకం దిద్ది పెళ్లి కుమార్తెగా అలంకరణ చేశారు. గణపతి పూజ,పసుపు, కుంకుమ, గంధంను గంగా జలంతో కలిపి పుణ్యవచనం వంటి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. కంకణంతో రక్షాబంధనం చేసి సకల దేవతల ఆశీర్వచనాల కోసం మహా సంకల్పం, యజ్ఞోపవీతం వంటి పూజా కార్యక్రమాలు జరిపారు. తర్వాత స్వామి, అమ్మవారి గోత్ర నామాలు చదివి జిలకర, బెల్లం పెట్టి మాంగల్య ధారణ చేశారు.కైలాసం నుంచి దిగివచ్చిన ఆది దంపతుల కళ్యాణ మహోత్సవ ఘట్టాన్ని పంచభూతాల సాక్షిగా పూర్తి చేశారు. ఈ వేడుకలను తిలకించిన భక్తులు పరవశించిపోయారు. అలాగే శివ నంది, గుండ్ల బ్రహ్మేశ్వరం, విష్ణు నంది క్షేత్రాల్లో స్వామివారి కల్యాణ మహోత్సవ వేడుక కమనీయంగా సాగింది. కళ్యాణ మహోత్సవం తర్వాత ఆది దంపతులు మంగళ గౌరీ పూజ అనంతరం ప్రదోషకాలంలో నంది వాహనంపై విహరించారు. నేత్రపర్వంగా సాగిన ఈ వేడుకలను తిలకించిన భక్తులు పరవశించిపోయారు. ఓంకార క్షేత్రానికి వచ్చిన భక్తులకు శ్రీ కాశిరెడ్డి నాయన ఆశ్రమ నిర్వాహకులు అన్న ప్రసాద వితరణ చేశారు. కాగా ఈ వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఎస్సై జగన్మోహన్ సిబ్బందితో పటిష్ట భద్రతా చర్యలు చేపట్టారు.

# సంచలనం రేపిన మరో వికృత కామ క్రీడ ..

## ఈ సారి వంతు టీడీపీ నాయకుడిది..

## మైనర్ బాలికను లొంగదీసుకుని ఆ బాలికతో కామక్రీడా..





**ఏపీ బ్యూరో, ఫిబ్రవరి 16 - (రిపబ్లిక్ న్యూస్) -**

మదనపల్లి :- కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రంలో ఆడబిడ్డలకు భద్రత కరువైంది. ఎక్కడో ఒకచోట మహిళలు వేధింపులకు గురవుతూనే ఉన్నారు. 19 నెలల పాలనలో ఎక్కడో ఒకచోట మహిళలపై అఘాయిత్యాలు చోటు చేసుకుంటూనే ఉన్నాయి. నెల రోజులకు ముందు జనసేన శాసనసభ్యులు అరవ శ్రీధర్ ఘటన మరువక ముందే తాజాగా మరో ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకెళ్తే హిందూపురంలో టీడీపీ నేత వికృత చేష్టలు బట్టబయలైంది. టీడీపీ నాయకుడు నాగేంద్ర మైనర్ బాలికను ట్రాప్ చేసి నగ్న వీడియోలు తీశాడు. బాలికల అశ్లీల దృశ్యాలు చిత్రీకరించి బెదిరింపులకు పాల్పడుతు న్నాడని మైనర్ బాలికల తల్లిదండ్రులు మీడియాను ఆశ్రయించారు. స్కూల్ కు వెళ్లే అమ్మాయిలపై లైంగిక వేధింపులకు పాల్పడుతున్నాడని ఆరోపించారు. టీడీపీ నాయకుడు నాగేంద్ర హిందూపురం నియోజకవర్గ పరిధిలోని చిలమత్తూరు మండలానికి చెందినవాడిగా తెలుస్తోంది. బాలకృష్ణ ప్రాతినిధ్యం వహిస్తున్న హిందూపురం నియోజకవర్గం లో ఈ దారుణ ఘటన చోటు చేసుకోవడంతో రాష్ట్ర మహిళలు అగ్గిమీద గుగ్గిలమవుతున్నారు. తాజాగా నాగేంద్ర వ్యవహారం సోషల్ మీడియాలో వైరల్ గా మారడంతో మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. హోం మినిస్టర్ మహిళా అయ్యుండి ఇన్ని దారుణాలు జరుగుతున్న ఎందుకు చర్యలు తీసుకోవట్లేదని మహిళలు ఆరోపిస్తున్నారు. ఈ ఘటన పై మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ సీఎం బావమరిది, మంత్రి లోకేశ్ మామ నందమూరి బాలకృష్ణ నియోజకవర్గం హిందూపురంలో టీడీపీ నాయకుడు తన వికృత చేష్టలకు బలైన మైనర్ బాలికకు న్యాయం జరగాలని టీడీపీ నాయకుడు నాగేంద్ర పై కఠిన చర్యలు తీసుకోవాలని మహిళలు కోరారు. రాష్ట్రంలో రోజురోజుకు కూటమి నేతల ఆగడాలు స్తుతివించుతున్నాయని మహిళలు ఆరోపించారు. టీడీపీ నాయకుడు నాగేంద్ర మైనర్ బాలికను లొంగదీసుకోవడం బాధాకరమని ఆయన వికృత చేష్టలు రాష్ట్రవ్యాప్తంగా వీడియోల రూపంలో వైరల్ కావడం జీర్ణించుకోలేని విషయమని ఆ మైనర్ బాలికతో అసభ్యంగా ప్రవర్తిస్తూ ఆయనే వీడియోలు తివ్వడం ఎంతవరకు సమంజసమని వాట్సాప్ ద్వారా వీడియో కాల్స్ మాట్లాడడం, ప్రైవేటు పార్ట్స్ చూపించమని ఒత్తిడి చేసి రాక్షసానందం పొందిన వీడియోలు వైరల్‌గా మారాయని నాగేంద్ర వీడియో కాల్స్, నేరుగా శృంగార వీడియోలు తీయడం నియోజకవర్గంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపుతోందని నియోజకవర్గంలో టీడీపీ నేతల వికృత చేష్టలకు అడ్డూ అదుపు లేకుండా పోతున్నాయని మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. బాలికలకు సంబంధించిన వీడియోలు తీయడమే నేరమనుకుంటే వాటిని ఎలా బయటకు పంపించారన్న చర్చ కూడా జోరుగా సాగుతోంది. బ్లాక్‌మెయిల్ చేయడానికి అమ్మాయిల వీడియోలు తీసి ఉండవచ్చున్న అనుమానాలు రేకెత్తుతున్నాయి. టీడీపీ నాయకుడు నాగేంద్ర మైనర్ బాలికలను టార్చర్ పెడుతున్నాడని వీడియో కాల్స్ చేసి ప్రైవేటు పార్ట్స్ చూపించాలని ఒత్తిడి చేస్తున్నాడని మైనర్ బాలికల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు..

# తొట్టి వారిపల్లె రామాలయ నిర్మాణాన్ని పరిశీలించిన శ్రీకాంత్ రెడ్డి..

## గంగమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ప్రార్థన..









**ఏపీ బ్యూరో, ఫిబ్రవరి 16 - (రిపబ్లిక్ న్యూస్) -**

మదనపల్లి :- రామాపురం మండల కేంద్రమైన సుద్దమల్ల గ్రామం తొట్టివారిపల్లెలో నిర్మాణ దశలో ఉన్న రామాలయాన్ని సోమవారం వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ పురోగతిపై గ్రామస్తులతో చర్చించి, పనులు నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. పల్లె ప్రజల ఐక్యంతో ఆలయాన్ని నిర్మించుకోవడం అభినందనీయమని శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. తొట్టివారిపల్లె ప్రజలు శ్రీకాంత్ రెడ్డిని దు దుశ్శాలువతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.

**ప్రజలతో ఆత్మీయ మమేకం..**

తొట్టివారిపల్లె ప్రజలతో శ్రీకాంత్ రెడ్డి మమేకమై ఆత్మీయ పలకరింపుతో యోగక్షేమాలు అడిగి తెలుసుకుని గ్రామ సమస్యలను అడిగి విచారించారు. పల్లె అభివృద్ధి, ఆలయ నిర్మాణం తదితర అంశాలపై ప్రజలతో చర్చించారు.

**శ్రీ గంగమ్మ తల్లి దర్శనానికి ముఖ్యఅతిథిగా హాజరైన గడికోట శ్రీకాంత్ రెడ్డి..**

తొట్టివారిపల్లి నుంచి తిరుగు ప్రయాణమై రాయచోటి మండల కేంద్రమైన గొర్లముదివీడు గ్రామ పంచాయతీలోని ఏకిలంకపల్లె గ్రామ సర్పంచ్ రెడ్డెమ్మ కుమారుడు, వైఎస్ఆర్ సీపీ నాయకుడు రామోహన్ కుటుంబ సభ్యులు గంగమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. వాళ్ల ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా గడికోట శ్రీకాంత్ రెడ్డి విచ్చేశారు. ఈ సందర్భంగా రామ్మోహన్ కుటుంబ సభ్యులతో ఏకమై శ్రీ గంగమ్మ తల్లి ఆలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ పూజారులు ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. పండుగ మరుసటి రోజు అమ్మవారిని దర్శించుకోవడం ఆనందంగా ఉందని అమ్మవారి దివ్య ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని సకాలంలో వర్షాలు కురిసి రైతన్నలు పండించిన పంటలు చేతికి వచ్చి వారిని లాభదాయకంగా నడపాలని వేడుకున్నట్టు ఆయన తెలిపారు. తొలుత గ్రామంలోకి విచ్చేసిన శ్రీకాంత్ రెడ్డిని గ్రామస్తులంతా ఏకమై బాణాసంచా పేలుస్తూ పూల మాలలతో గజమాలతో ఘన స్వాగతం పలికారు. దుశ్శాలువలు కప్పి మహాశివరాత్రి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ గంగిరెడ్డి, నాయకులు రాజారెడ్డి, దివాన్, హనుమంత్ రెడ్డి, వైఎస్ఆర్ సీపీ మండల ఉపాధ్యక్షుడు తిరుపాల్ నాయుడు, బసిరెడ్డి, మల్ రెడ్డి, రవీంద్ర రెడ్డి, రవీంద్ర రెడ్డి, ఈశ్వరయ్య, చెన్నకృష్ణ, బాబు రెడ్డి, దస్తగిరి రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, ఫక్కీరా రెడ్డి, వెంకట్రామి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ బోయకొండ గంగమ్మను దర్శించుకున్న తంబళ్లపల్లి శాసనసభ్యులు..

## బోయకొండకు చైర్మన్ దిక్కేది.. పెద్దిరెడ్డి ద్వారకా నాథ్ రెడ్డి







**ఏపీ బ్యూరో, ఫిబ్రవరి 16 - (రిపబ్లిక్ న్యూస్) -**

మదనపల్లి :- చౌడేపల్లి మండల కేంద్రమైన దిగువ బోయినపల్లి గ్రామం వెలసి రాష్ట్రంలోనే శక్తి ఆలయాల్లో ఒకటై భక్తులు కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా పూలు రాల్చి వరాలిచ్చే అమ్మవారిగా, సంతాన ప్రాప్తి అమ్మవారిగా విరాజిల్లుతున్న మహిమాన్వితా క్షేత్రం శ్రీశ్రీశ్రీ బోయకొండ గంగమ్మ ఆలయానికి సోమవారం తంబళ్లపల్లి శాసనసభ్యులు పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి విచ్చేశారు. ఆలయ ప్రాంగణం వద్దకు విచ్చేసిన ఆయన్ని ఆలయ అధికారులు గౌరవ మర్యాదలతో స్వాగతం పలికారు. ఆలయ వేద పండితులు పూర్ణకుంభాలతో మంత్రోచ్చారణ పఠిస్తూ ప్రదక్షిణానంతరం ఆలయంలోనికి ఆహ్వానించారు. ఆలయ అధికారులు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. ఆలయ అధికారులు ఏర్పాటు చేసిన ద్వారంలో వెళ్లి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ పూజారులు వివిధ పూజ కార్యక్రమాలు నిర్వహించారు. వేద పండితులచే ఆశీర్వచనం స్వీకరించారు. ఆలయ ఈవో ఏకాంబరం తీర్థ ప్రసాదాలు అందజేసి అమ్మవారి ఫోటోను అందించి దుశ్శాలువ కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మరుసటి రోజు అమ్మవారి దర్శించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని గత ప్రభుత్వ హయాంలో ఆలయం ఎంతగానో అభివృద్ధి చెందిందని అమ్మవారి రాబడి పెరిగిందని ఆలయ రూపురేఖలు మారాయని కూటమి ప్రభుత్వం అధికారాన్ని చేపట్టి దాదాపుగా రెండు సంవత్సరాలకు దగ్గరవుతున్నా ఇంతవరకు చైర్మన్ ను ప్రకటించకపోవడం చూస్తుంటే అమ్మవారి ఆలయం పై కూటమి ప్రభుత్వానికి ఎంత నిర్లక్ష్యమో దీన్నిబట్టి అర్థం చేసుకోవచ్చని ద్వారకానాథ్ రెడ్డి విమర్శించారు. గత వైసీపీ ప్రభుత్వ పాలనలోనే ఆలయం దినదినాభివృద్ధి సాధించిందని మాజీ మంత్రి పుంగనూరు శాసనసభ్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆలయాన్ని ఎంత అభివృద్ధి చేశారో ఎంత రాబడి పెంచారన్నది ప్రతి ఒక్కరికి తెలుసని కూటమి ప్రభుత్వ పాలనలో ఆలయాలన్నీ ఇలాగే తయారయ్యాయని ద్వారకానాథ్ రెడ్డి మండిపడ్డారు..

# కల్తీ మద్యం కేసుకు సంబంధించి విచారణ కొరకు తంబళ్లపల్లి కోర్టుకు హాజరైన జోగి బ్రదర్స్..

## వైసీపీ అధికారంలోకొచ్చాక పార్టీ వాళ్లను టార్గెట్ చేస్తూ హింసించిన వారి పని పడతాం.. జోగి రమేష్



**ఏపీ బ్యూరో, ఫిబ్రవరి 16 - (రిపబ్లిక్ న్యూస్)**

మదనపల్లి :- ములకలచెరువు కల్తీ మద్యం కేసులో నిందితులుగా ఉన్న ఏ 32 మాజీ మంత్రి జోగి రమేష్ ఆయన సోదరుడు ఏ 33 జోగి రాము, ఏ 29 అల్లాబక్షు, ఏ 19 అన్సర్రాసు, ఏ 16 కిరీకంటి రవి, ఏ 14 బాలరాజు, ఏ6 మని మారన్, ఏ 5 రాజేష్ మొత్తం ఎనిమిది మంది నిందితులు సోమవారం తంబళ్లపల్లె జూనియర్ సివిల్ కోర్టుకు విచారణ నిమిత్తం హాజరయ్యారు. వాదోపవాదాలు విన్న న్యాయస్థానం కేసును వాయిదా వేసింది. ద్వారకానాథ్ రెడ్డి ఆదేశాలతో జోగి సోదరులను కలిసేందుకు నియోజకవర్గ వ్యాప్తంగా వైసీపీ శ్రేణులు పెద్ద ఎత్తున తంబళ్లపల్లెకు తరిలొచ్చారు. ఒక్కసారిగా ఎంతమంది తరలి రావడంతో కోర్టు ప్రాంగణం కిక్కిరిసింది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యగా పోలీసులు గట్టి భద్రత ఏర్పాట్లు చేశారు. న్యాయస్థానం నుండి వెలుపలకు వస్తున్న జోగి రమేష్ ను వైసీపీ శ్రేణులు కలిసేందుకు పోటెత్తారు. కరచాల మందించేందుకు పోటీపడ్డారు. తంబళ్లపల్లి కోర్టుకు హాజరవుతున్న జోగి సోదరులకు మొలకలచెరువు సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై అనిల్ కుమార్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. న్యాయస్థానం నుండి బయటకొచ్చిన జోగి సోదరులకు అనుకూలంగా వైసీపీ శ్రేణులు నినాదాలు చేస్తూ హర్షద్వానాలతో హోరెత్తించారు. అనంతరం కోర్టు దగ్గర నుండి నేరుగా తంబళ్లపల్లి శాసనసభ్యులు పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి స్వగృహానికి వెళ్లారు. వీరిని ద్వారకానాథ్ రెడ్డి దుశ్శాలువలు కప్పి పూల బొకే అందించి స్వాగతించారు. ప్రస్తుతం జరుగుతున్న రాజకీయ పరిణామాలపై చర్చించారు. కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపై మండిపడ్డారు. కూటమి నేతలు కక్షపూరితంగా వ్యవహరిస్తూ అక్రమ కేసులు పెట్టి రాక్షసానందం పొందుతున్నారని అధికారం ఎల్లవేళలా ఉండదని వాళ్లు గ్రహించాలని ప్రజల చల్లటి దీవెనలతో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాబోతుందని ఇప్పుడు విర్రవీగుతున్న వాళ్ల పని పట్టడం ఖాయమని వాళ్లు సప్త సముద్రాలు అవతల ఉన్న తప్పు చేసిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని పట్టుకొచ్చి మరీ శిక్షిస్తామని జోగి రమేష్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయనను మర్యాదపూర్వకంగా కలిసిన వారిలో వైసీపీ స్టేట్ జాయింట్ సెక్రెటరీ ఆముదాల మధుసూదన్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి ప్రవీణ్ కుమార్ రెడ్డి, ములకలచెరువు, తంబళ్లపల్లి సర్పంచుల సంఘం అధ్యక్షులు బిల్లూరి విష్ణువర్ధన్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, ఎంపీపీ శ్యామల కోటిరెడ్డి, సర్పంచులు నీలోఫర్ మైనుద్దీన్, శ్రీనివాసులు, మల్లయ్య కొండ మాజీ చైర్మన్ మల్ రెడ్డి, ములకలచెరువు మాజీ సర్పంచ్ దిన్నెపాటి రవీందర్ రెడ్డి, కన్నెమడుగు ఎంపీటీసీ మహేష్, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు రామ్మూర్తి, కిషోర్ రెడ్డి పెద్ద ఎత్తున వైసీపీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు..

# విశాఖ బీచ్‌లో విషాదం

## అలల ధాటికి కొట్టుకు పోయి విద్యార్థి మృతి



విశాఖపట్టణం, **ఫిబ్రవరి 16 (రిపబ్లిక్ న్యూస్)**

విశాఖ సాగర తీరంలో ఆదివారం విషాదం నెలకొంది. బీచ్‌లో సరదాగా స్నానానికి దిగిన యువకుడు ప్రాణాలు కోల్పోయాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కొమ్మదిలోని గాయత్రి విద్యా పరిషత్ ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ చివరి సంవత్సరం చదువుతున్న ఆరుగురు విద్యార్థులు ఆదివారం రుషికొండ బీచ్‌కు వెళ్లారు. రేడిసన్ బ్లూ రిసార్ట్ వెనుక ఉన్న సముద్రతీరంలో ఐదుగురు స్నానానికి దిగారు. వీరిలో పి.అరవింద్ కృష్ణ (21) అలల తాకిడికి ఒక్కసారిగా కొట్టుకుపోయాడు. గమనించిన అతని స్నేహితుడు రాజీవ్.. అరవింద్‌కృష్ణను కాపాడే ప్రయత్నంలో అతను కూడా నీటిలో మునిగిపోయాడు. స్పందించిన బ్లూ బీచ్ లైఫ్ గార్డ్ సిబ్బందితోపాటు బోటింగ్ యాజమాన్యం ఇద్దరినీ రక్షించి ఒడ్డుకు చేర్చారు. అపస్మారక స్థితిలో ఉన్న అరవింద్‌కృష్ణను అంబులెన్స్‌లో స్థానిక ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ అరవింద్ మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుడి స్వస్థలం రాజమండ్రి. రాజీవ్ అనే విద్యార్థి క్షేమంగా బయటపడటంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు. అరిలోవ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# కోటిన్నర విలువైన లోహపు లోడుతో మాయమైన అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

## చాకచక్యంగా వ్యవహరించి కేసు ఛేదించిన అన్నమయ్య జిల్లా పోలీసులు..



**ఏపీ బ్యూరో, ఫిబ్రవరి 16 - (రిపబ్లిక్ న్యూస్) -**

**మదనపల్లి :-** కోటిన్నర విలువైన లోహపు లోడుతో చెక్కేసిన అంతర్రాష్ట్ర దొంగల ముఠా ను అన్నమయ్య జిల్లా పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి అరెస్ట్ చేశారు. అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ ఆదేశాల మేరకు రాయచోటి డీఎస్పీ ఎం.ఆర్. కృష్ణమోహన్ సోమవారం డిఎస్పీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో దారి దోపిడీ కేసు వివరాలను వెల్లడించారు. రామపురం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఈ భారీ ట్రక్కు దొంగతనం కేసును పోలీసులు కేవలం 48 గంటల్లోనే ఛేదించి నిందితులను అరెస్ట్ చేశారు. కేసు వివరాలను పోలీస్ శాఖ వెల్లడించింది. ఈ నెల 14వ తేదీన మహారాష్ట్రకు చెందిన ట్రక్కు డ్రైవర్ షేక్ ఇర్ఫాన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు రామాపురం పోలీస్ స్టేషన్ Cr.No. 21/2026, U/s 309(6) BNS`2023 కింద కేసు నమోదైంది. బాధితుడు ట్రక్కులో విలువైన లోహపు ముద్దలను తరలిస్తుండగా, నిందితులు లోన్ ఈఎంఐ బాకీ ఉన్నామంటూ నమ్మించి, అడ్డగించి, డ్రైవర్‌పై దాడి చేసి ట్రక్కుతో సహా పరారయ్యారు.

**పోలీసుల మెరుపు దాడులు..**

జిల్లా ఎస్పీ పర్యవేక్షణలో రంగంలోకి దిగిన లక్కిరెడ్డిపల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కృష్ణంరాజు నాయక్, అన్నమయ్య జిల్లా సీసీఎస్ సీఐ చంద్రశేఖర్ టీమ్ మరియు రామాపురం ఎస్ఐ శివకుమార్ బృందాలు సోమవారం చిట్లూరు సమీపంలోని నిర్మానుష్య ప్రాంతంలో దాడులు నిర్వహించారు. వీరిని చూసిన నిందితులు పారిపోవడానికి యత్నించారు. చేజ్ చేసి నలుగురు నిందితులను పోలీసులు చుట్టుముట్టి అదుపులోకి తీసుకున్నారు. నిందితుల వివరాలను పోలీసులు వెల్లడించారు. నిందితుడు అంతా మహారాష్ట్రకు చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. రాజ పుత్ర మల్లారి పిండే (32), నిసార్ రఫీక్ షేక్ (23), లక్ష్మణ్ దిగంబర్ షేక్ (35), సూరజ్ రమేష్ చౌదరి (29) వివరాలను తెలిపారు. వారి



వద్ద నుంచి (సుమారు రూ. 1.50 కోట్లు) స్వాధీనం చేసుకున్నామని పోలీసులు వెల్లడించారు. RAJ 40 ` GA ` 6419 నంబరు గల అశోక్ లేలాండ్ ట్రక్కును, నేరానికి ఉపయోగించిన MH45`AL`1923 నంబరు గల స్కార్పియో వాహనాన్ని మరియు దాడికి ఉపయోగించిన తోలు కొరడా మరియు 5 సెల్‌ఫోన్లను స్వాధీనపరుచుకున్నారు. ట్రక్కులో ఉన్న 33 లోహపు ముద్దలు (ASX Alloy 1.80% SN Alloy) లను పట్టుకున్నారు. క్లిష్టమైన ఈ కేసును అతి తక్కువ సమయంలో ఛేదించిన పోలీస్ అధికారులను మరియు సిబ్బందిని జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారు. రివార్డుల కొరకు పై అధికారులకు పంపుతానని ఎస్పీ వెల్లడించారు..

# వైద్య వృత్తిలో విలువలు పాటించాలి

**విలువలు పాటించకపోతే శిక్షార్హులు**

**మానవత్వంతో వైద్యం అందించాలి**

**ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎం విజయశ్రీ**

**సూపరింటెండెంట్ ఆచార్య డాక్టర్ మల్లేశ్వరి**

**అనంతపురం వైద్యం, ఫిబ్రవరి 16,( రిపబ్లిక్ న్యూస్ ):**
అనంతపురం ప్రభుత్వ మెడికల్ కళాశాల 2020 వ బ్యాచ్ వైద్య విద్యార్థులు 150 మంది హౌస్ సర్జన్ కోర్స్ పూర్తి చేసుకున్నారు. మరొక 10 రోజుల్లో మెడికల్ కళాశాల స్నాతకోత్సవం జరుపుకోబోతున్న సందర్భంగా మెడికల్ కళాశాల సుశ్రుత హాల్లో "వైద్య వృత్తి లో విలువలు" అన్న అంశంపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. మెడికల్ ఎథిక్స్ లోబడి వైద్య వృత్తిని నిర్వహించాలని, లేనియెడల ప్రజలకు విఘాతం కలిగించే విధంగా వైద్య వృత్తి ఉంటే వారిపై కఠిన శిక్షలు ఉంటాయని మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎం విజయశ్రీ, ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్ ఆచార్య డాక్టర్ మల్లేశ్వరి హౌస్ సర్జన్స్ ను ఉద్దేశించి తెలియజేశారు. ఫోరెన్సిక్ మెడిసిన్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ గాలేటి చంద్రశేఖర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వైద్య వృత్తిలో పాటించాల్సిన విలువలపై




సోదాహరణంగా వివరించారు.

**ఆరోగ్య భారతావని నిర్మించడంలో మీరందరూ పనిచేయాలి**

ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం విజయ శ్రీ మాట్లాడుతూ ఎన్ని కోట్లు సంపాదించాం అన్నది ముఖ్యం కాదని ఎన్ని లక్షల మంది ప్రజల హృదయాలలో ఆరోగ్యాన్ని ప్రసాదించడం ద్వారా శాశ్వత స్థానాన్ని పొందాం అన్నదే ముఖ్యంగా వైద్య వృత్తి ఉండాలని, ఆరోగ్య భారతావని నిర్మించడంలో మీరందరూ త్రికరణ శుద్ధితో పనిచేయాలని తెలిపారు.
సూపరింటెండెంట్ డాక్టర్ మల్లేశ్వరి మాట్లాడుతూ గ్రామాల్లో ,పట్టణాల్లో ఎంతోమంది పేద రోగులకు మీరు




విలువైన వైద్యాన్ని నెలలో ఒక్క రోజైన ఉచితంగా నిర్వహించి వారి ఆరోగ్యం మెరుగుపడేలా తీర్చి దిద్దుతారని, చదువుకున్న కళాశాల గర్వంగా చెప్పుకునే విధంగా ఉత్తమ డాక్టర్లగా సమాజంలో సామాజిక బాధ్యతతో సేవలు అందించాలని కోరారు.

**వివిధ ప్రొఫెసర్లు, వైద్యులు**

ఈ కార్యక్రమంలో సామాజిక వైద్యశాస్త్ర విభాగ ప్రొఫెసర్ ఆచార్య డాక్టర్ ఆది నటేష్ , వైస్ ప్రిన్సిపాల్ లు ఆచార్య డాక్టర్ షారోన్ సోనియా, ఆచార్య డాక్టర్ తెలుగు మధుసూదన్, ఆచార్య డాక్టర్ శంకర్, ఆచార్య డాక్టర్ శంషాద్ బేగం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హౌస్ సర్జన్ లతో ప్రతిజ్ఞ చేయించి ఎథిక్స్ సర్టిఫికెట్స్ ను వైద్య విద్యార్థులకు అందజేశారు.

# ఫాస్టర్ కు ఆర్థిక సాయం అందజేత

**పాస్టర్ రెడ్డి వారి నెహెమ్యా నాగరాజు**



**అనంతపురం రూరల్, ఫిబ్రవరి 16,( రిపబ్లిక్ న్యూస్ )**
గత వారం క్రితం సోమందేపల్లి వద్ద పాస్టర్ దివాకర్ ద్విచక్ర వాహనం అదుపుతప్పి కాలు, భుజం విరగడంతో అనంతపురం సవేరా ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించి మెరుగైన వైద్యం అందించారు. సోమవారం పాస్టర్ దివాకర్సవేరా ఆస్పత్రి నుంచి డిస్చార్జ్ అయ్యి బొమ్మపర్తి గ్రామంలోని సమీప బంధువు ఇంటికి వెళ్లారు. అది తెలుసుకొన్న అసోసియేషన్ అధ్యక్షులు పాస్టర్ రెడ్డి వారి నెహెమ్యా నాగరాజు ఆధ్వర్యంలో అసోసియేషన్ తరపున పాస్టర్ దివాకర్ ఉన్న ఇంటికెళ్ళి వైద్య సహాయం కోసం రూ.11 వేలు ఆర్థిక సాయం అందజేశారు.అందజేసిన వారిలో వైస్ ప్రెసిడెంట్ పాస్టర్. పి. మార్క్, సెక్రటరీ పాస్టర్. జి ఆర్ ఆనంద్ , జాయింట్ సెక్రెటరీ పాస్టర్. వి. మనష్షే , ట్రెజరర్ పాస్టర్. కె. జీవన్ బాబు, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ పాస్టర్. శాంత వర్ధన్, డాక్టర్ విజయ్ కుమారి తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా ఆర్థిక సాయం చేసిన వారికి పాస్టర్ దివాక కృతజ్ఞతలు చెప్పారు.

# ఘనంగా శ్రీ కృష్ణదేవరాయల జయంతి ఉత్సవాలు







**అనంతపురం ఎస్కేయూ, ఫిబ్రవరి 16,(రిపబ్లిక్ న్యూస్)**
శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో శ్రీ కృష్ణదేవరాయల 555వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇన్చార్జి ప్రిన్సిపాల్ ఆచార్య. యం.మునినారాయణప్ప అధ్యక్షత వహించగా గౌరవ అతిథిగా విశ్వవిద్యాలయ కులఅమాత్యులు
ఆచార్య.జి. వెంకట నాయుడు ,విశిష్ట అతిథిగా విశ్వవిద్యాలయ రిజిస్టర్ డాక్టర్.ఈ.రమేష్ బాబు , కీళకోపన్యాసకర్తగా, చరిత్ర శాఖ ఆచార్యులు.కె.మల్లికార్జున రెడ్డి తదితరులు హాజరయ్యారు.

**తులు భాషకు చెందిన వ్యక్తి తెలుగు భాష కోసం కృషి**

కులఅమాత్యులు ఆచార్య.జి. వెంకట నాయుడు మాట్లాడుతూ శ్రీ కృష్ణదేవరాయలు అనేక రంగాలలో నైపుణ్యం సాధించి యుద్ధ రంగంలోనే కాకుండా సంగీత,సాహిత్య రంగాల్లో కూడా విశేష ప్రావీణ్యాన్ని సాధించి విజయనగర సామ్రాజ్యాన్ని సంగీత సాహిత్య సంపదలకు వారసత్వంగా నిలిపిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు.తాను తులు భాషకు చెందిన వాడైనప్పటికీ కర్ణాటక రాజైన తెలుగు భాష కోసం విశేషమైన కృషి చేసిన వ్యక్తిగా మనకి కనిపిస్తారన్నారు.
రిజిస్టర్ డాక్టర్.ఈ.రమేష్ బాబు మాట్లాడుతూ విజయ నగర సామ్రాజ్యంలో అనేక చెరువులు త్రవించి నీటి పారుదల రంగానికి విశేష కృషి చేశారని పేర్కొన్నారు. శ్రీ కృష్ణదేవరాయల జననం రాయలసీమ ప్రాంతానికే కాక,భారతదేశానికే తలమానికమన్నారు.
కీలకోపన్యాస కర్తగా హాజరైన చరిత్ర శాఖ ఆచార్యులు కె.మల్లికా ర్జున రెడ్డి మాట్లాడుతూ విజయనగర రాజులలో శ్రీ కృష్ణదేవరాయల గొప్పతనాన్ని సాంఘిక పరంగా, ఆర్థికపరంగా, సామాజికపరంగా అతను చేసినటువంటి అనేక మార్గదర్శకాలను సహేతుకంగా వివరించారు. ముఖ్యంగా వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయడం తద్వారా ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచడానికై అనేక రకాల చెరువులను తవ్వించి అభివృద్ధి చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. విజయ నగర సామ్రాజ్యంను బాగా విస్తరించడంతో పాటు అన్ని రంగాలను అభివృద్ధి చేశారు.ముఖ్యంగా సాంస్కృతికపరంగా సామాజికపరంగా భాషల అభివృద్ధి పరంగా నేటి పాలకులు శ్రీ కృష్ణ దేవరాయలని ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన నొక్కి చెప్పారు.

**పరమత సహనాలకు నిలువెత్తు నిదర్శనం**

సభాధ్యక్షులు ఆచార్య. యం.ముని నారాయణప్ప మాట్లాడుతూ భాషల అభివృద్ధి కోసం శ్రీ కృష్ణదేవరాయలు ఎంతో కృషి చేశారని, పరభాష పరమత సహనాలకు నిలువెత్తు నిదర్శనం అని కొనియాడారు. జయంతి ఉత్సవ కార్యక్రమానికి కన్వీనర్ గా వ్యవహరించిన సామాజిక శాస్త్ర విభాగం సహాయాచార్యులు డాక్టర్.చాగంటి రామిరెడ్డి మాట్లాడుతూ నేటి యువత శ్రీ కృష్ణ దేవరాయలను ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఎవాల్యూయేషన్ ఆచార్య.జి.వి.రమణ, మేనేజ్మెంట్ విభాగాదిపతి ఆచార్య.పి.మురళి, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య.సోమశేఖర్ , ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య.రామచంద్ర,ఫైనాన్స్ ఆఫీసర్ డాక్టర్.లోకేష్ ,సూపరిండెంట్.డాక్టర్.చంద్ర బాబు ,డాక్టర్.కృష్ణుడు, డాక్టర్.అనిత ఫార్మసీ కళాశాల,ఇంజనీరింగ్ కళాశాల,వివిధ విభాగాల ఆచార్యులు, బోధనేతర ఉద్యోగులు,పరిశోధక విద్యార్థులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ ట్రస్ట్ వార్షికోత్సవ వేడుకలు

**జిల్లాలో బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేస్తాం .. ఎమ్మెల్యే**




**అనంతపురం సంక్షేమం, ఫిబ్రవరి 16,( రిపబ్లిక్ న్యూస్ ):**
కష్టాల్లో ఉన్న అభాగ్యులను ఎన్టీఆర్ ట్రస్ట్ ఒక ఆపద్బంధులా నిలుస్తోందని.. ఆ సంస్థ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరమ్మ ఒక తల్లిలాగా ఆదుకుంటున్నారని.. అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్ 30వ వార్షికోత్సవ వేడుకల్ని అర్బన్ టీడీపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే దగ్గుపాటితో పాటు టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**కొన్ని లక్షల మంది జీవితాల్లో వెలుగులు నింపింది**

ఈ సందర్భంగా ఎన్టీఆర్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరమ్మకి, అలాగే ఆసంస్థలో పనిచేస్తున్న వారికి ఎమ్మెల్యే దగ్గుపాటి శుభాకాంక్షలు తెలిపారు. విశ్వవిఖ్యాత నందమూరి తారకరామారావు పేరు మీదుగా స్థాపించబడిన ఎన్టీఆర్ ట్రస్ట్ 29 సంవత్సరాలు పాటు కొన్ని లక్షల మంది జీవితాల్లో వెలుగులు నింపిందన్నారు. ఒక సంస్థ ఇన్ని రోజులు సమర్థవంతంగా పనిచేస్తూ.. ప్రజలకు సేవలు అందించడం మామూలు విషయం కాదన్నారు. మేనేజింగ్ ట్రస్టీగా ఎన్టీఆర్ తనయ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సతీమణి భువనేశ్వరమ్మ బాధ్యతలు తీసుకున్నప్పటి నుంచి ఒక తల్లిలాగా కష్టాల్లో ఉన్నవారిని ఆదుకుంటున్నారన్నారు. ఒక బిడ్డకు కష్టం వస్తే తల్లి ఏ విధంగా స్పందిస్తారో.. ఆమె ఆ విధంగా స్పందిస్తున్నారన్నారు.

**జీవనోపాధి కల్పన వంటి ఎన్టీఆర్ ట్రస్ట్ సేవలు విస్తృతం**

విద్య, వైద్యం, విపత్తు నిర్వహణ, ఉపాధి కల్పన వంటి కార్యక్రమాలు ద్వారా ఎంతో మంది జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. 29 ఏళ్ల ప్రయాణంలో ఎందరో బిడ్డలకు విదేశీ విద్యను కూడా అందించారన్నారు. ఫ్యాక్షన్ ప్రభావిత కుటుంబాలను పిల్లలను అక్కున చేర్చుకొని ఉన్నత స్థానాలకు తీసుకెళ్లారన్నారు. మహిళా సాధికారత జీవనోపాధి కల్పన వంటి వాటి విషయంలో కూడా ఎన్టీఆర్ ట్రస్ట్ సేవలు విస్తృతంగా సాగుతున్నాయన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో బ్లడ్ బ్యాంకులను ఏర్పాటు నిర్వహిస్తున్న ఘనత ఎన్టీఆర్ ట్రస్ట్ కు మాత్రమే దక్కిందన్నారు. ఇప్పుడు ప్రతి జిల్లాలోనూ ఒక బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేయాలని నిర్ణయించాలని.. త్వరలోనే అనంతపురంలో కూడా బ్లడ్ బ్యాంక్ ప్రారంభమవుతుందన్నారు. రానున్న రోజుల్లో ఆ సంస్థ మరింత ముందుకెళ్లి కష్టాల్లో ఉన్న వారిని ఆదుకోవాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆకాంక్షించారు.

# మాజీ సైనికుల కోసం తిమ్మప్ప చేసిన సేవలు ఎనలేనివి

**తిమ్మప్పను ఘనంగా సత్కరించిన ఇరు జిల్లాల మాజీ సైనికుల సంఘం నాయకులు, మాజీ సైనికులు, వీరనారీలు**

**మాజీ సైనికులకు సేవ చేయడం తనకు ఎంతో గర్వ కారణం -ఉమ్మడి జిల్లా సైనిక సంక్షేమ అధికారి తిమ్మప్ప**







**అనంతపురము ప్రతినిధి, ఫిబ్రవరి 16,(రిపబ్లిక్ న్యూస్):**
**మాజీ సైనికుల సంక్షేమం** కోసం తిమ్మప్ప చేసిన సేవలు ఎనలేనివి, మరువలేనివని నూతన అధికారి మహమ్మద్ రజాక్, మాజీ సైనికుల సంఘం జిల్లా నాయకుడు విశ్వేశ్వర రావ్ పేర్కొన్నారు. సోమవారం ఉమ్మడి జిల్లా సైనిక సంక్షేమ కార్యాలయంలో కార్యాలయం సిబ్బంది, ఇరుజిల్లాల మాజీ సైనికుల సంఘం నాయకులు, వెటరన్స్, వీరనారీలు వారి కుటుంబ సభ్యులు వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ప్రమోషన్ బదిలీపై విజయవాడకు వెళుతున్న సందర్భంగా ఉమ్మడి జిల్లా సైనిక సంక్షేమ అధికారి తిమ్మప్ప గత రెండేళ్ల నుండి మాజీ సైనికులను, వీర నారీలను, సర్వీంగ్ సోల్జర్స్ ను తన సొంత కుటుంబ సభ్యులుగా పరిగణించి వారి సంక్షేమం కోసం సిబ్బంది, సహకారంతో ఫాస్ట్ గా, బెస్ట్ గా, హానెస్ట్ గా మరువ లేని, ఎనలేని సేవలు అందించారని కొనియాడారు.

**వీర సైనికుల వితంతువులు భావోద్వేగంతో కంటతడి**

సైనిక అధికారి తిమ్మప్ప మాజీ సైనికుల కుటుంబాలకు అండగా నిలిచి అందించిన సంక్షేమ పథకాలు, ఆయా త్రివిధ దళాల సైనిక రెజిమెంట్ల రికార్డు ఆఫీసులతో సమన్వయం చేసుకుని వేగంగా అందించిన పెన్షన్లు, చేసిన సేవలను ఎప్పటికీ మరువలేమని కొంతమంది మాజీ సైనికులు, యుద్ధంలో ప్రాణాలు కోల్పోయిన వీర సైనికుల వితంతువులు, వెటరన్స్ భావోద్వేగంతో కంటతడి పెట్టుకున్నారు. తిమ్మప్ప లాంటి మానవత్వం, సేవాభావం, నిజాయితీ గల సైనిక సంక్షేమ అధికారి ఉమ్మడి అనంతపురం జిల్లాకు దొరకడం మాజీ సైనికుల అదృష్టమని, ఆయన సేవలను ఆదర్శంగా తీసుకుని కొత్త సైనిక సంక్షేమ అధికారి పని చేయాలని కోరారు. అనంతరం, తిమ్మప్పను మాజీ సైనికులు, వీర నారీలు, సంఘం నాయకులు, కార్యాలయ నూతన అధికారి, సిబ్బంది తిమ్మప్పను ఘనంగా సత్కరించారు.

**పదవీ భాధ్యతలు ఎంతో సంతృప్తిని ఇచ్చాయి**

దేశ రక్షణ కోసం అహర్నిశలు సేవ చేసిన మాజీ సైనికులకు సేవ చేయడం తనకు ఎంతో గర్వకారణమని, సిబ్బంది, ఉన్నతాధికారులు, మాజీ సైనికులు, సంఘాల సహకారంతో గత రెండేళ్ల పాటు తాను నిర్వహించిన పదవీ భాధ్యతలు ఎంతో సంతృప్తిని ఇచ్చాయని తిమ్మప్ప ధన్యవాదాలతో తెలిపారు. కార్యాలయ నూతన అధికారి మహమ్మద్ రజాక్, మాజీ సైనికుల సంఘం జిల్లా నాయకుడు విశ్వేశ్వర రావ్, అనంతపురము, తాడిపత్రి, పుట్టపర్తి, గుంతకల్లు, కదిరి, హిందూపురం, కళ్యాణదుర్గం, ఉరవకొండ, ధర్మవరం తదితర ప్రాంతాల నుండి వచ్చిన మాజీ సైనిక సంఘం నాయకులు, వీర్ నారీలు, 85 సంవత్సరాల వెటరన్స్ బెల్లారి సత్యనారాయణ, పెద్దారెడ్డి, వీర్ నారీలు బోయ ప్రియాంక, పార్వతి, కార్యాలయం సిబ్బంది గిరీష్, బాబా, అమర్నాథ్, అనిల్, రమ తదితరులు తిమ్మప్పను ఘనంగా సత్కరించారు.

# శ్రీశ్రీశ్రీ భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామి వారిని దర్శించుకున్న మాజీ మంత్రి.. జోగి రమేష్

**భవిష్యత్తులో మల్లయ్య కొండ ప్రముఖ శైవ క్షేత్రంగా మరియు పర్యాటక కేంద్రంగా..**



**ఏపీ బ్యూరో, ఫిబ్రవరి 16 - (రిపబ్లిక్ న్యూస్) -**
మదనపల్లి :- సోమవారం కల్తీ మద్యం కేసులో తంబళ్లపల్లి న్యాయస్థానానికి విచారణ నిమిత్తం జోగి బ్రదర్స్ రమేష్, రాము హాజరయ్యారు. వాదోపవాదాలు విన్న న్యాయస్థానం కేసును వాయిదా వేసింది. వైసీపీ శ్రేణుల కోరిక మేరకు శ్రీశ్రీశ్రీ భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామి వారిని దర్శించుకునేందుకు మల్లయ్య కొండకు రాష్ట్ర మాజీ మంత్రి, బీసీ నేత జోగి బ్రదర్స్ జోగి రమేష్, రాము, జోగి రమేష్ తనయుడిని స్వాగతించారు. వారి కోరిక మేరకు వారి సొంత వాహనంలో మల్లయ్య కొండ పై కొలువైన మల్లికార్జున స్వామి వారి దర్శనానికి చేరుకున్నారు. ఆలయ ప్రాంగణం వద్దకు విచ్చేసిన వీరిని ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు. ఆలయ పూజారులు పూర్ణకుంభాలతో స్వాగతించారు. ఆలయ అధికారులు ప్రత్యేక దర్శన భాగ్యం ఏర్పాటు చేశారు. నేరుగా వెళ్లి మహా శివుడిని దర్శించుకున్నారు. స్వామివారికి పూజారులు నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. వివిధ పూజ కార్యక్రమాలను వీక్షించారు. దర్శనానంతరం ఆలయ అధికారులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయం వెలుపల జోగి రమేష్ మీడియాతో మాట్లాడుతూ మల్లయ్య కొండ పేరు విన్నానని కానీ ఇంతవరకు చూడలేదని స్వామి వారిని చూసే భాగ్యం నేటితో నా కల ఆసన్నమైందని మల్లికార్జున స్వామి వారిని చూస్తుంటే రెండు కళ్లు సరిపోవడం లేదని వివిధ పుష్పాలతో అలంకారంలో స్వామివారు చూడ చక్కగా దర్శనమిస్తున్నారని ఆలయం ఇంతలా అభివృద్ధి చెందడానికి పెద్దిరెడ్డి కుటుంబంతోనే సాధ్యమైందని మాజీ మంత్రి జోగి రమేష్ తెలిపారు. మల్లయ్య కొండ కు రోడ్డు, ఆలయ నిర్మాణం, అభివృద్ధి పనులు చేసిన ఘనత ఈ నియోజకవర్గ శాసనసభ్యులు పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డికి మాత్రమే చెల్లుతుందని ఆయన చేసిన ఎనలేని కృషి ఫలితమేనని ఆయన సహకారంతోనే ఆలయం అన్ని విధాల అభివృద్ధికి నోచుకుందని నేడు ఈ మల్లయ్య కొండకు వేలాది మంది భక్తులు తరలిరావడం చూస్తుంటే భవిష్యత్తులో మల్లయ్య కొండ ప్రముఖ శైవ క్షేత్రంగా మరియు పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెంది మరో శ్రీశైలం కావడం ఖాయమని జోగి రమేష్ చెప్పుకొచ్చారు. మల్లికార్జున స్వామి వారిని దర్శించుకునేందుకు ఆయనతో పాటు జిల్లా అధికార ప్రతినిధి ప్రవీణ్ కుమార్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు చౌడేశ్వర, ఎంపీపీ శ్యామల కోటిరెడ్డి, నల్లగుండ్ల మల్లికార్జున రెడ్డి, కిషోర్ కుమార్ రెడ్డి, శ్రీనివాసులు, భాస్కర్ రెడ్డి, హేమంత్ కుమార్, వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా రిపబ్లిక్



## రచయిత కొప్పుల ప్రసాద్ కు సన్మానం..



**నంద్యాల ఫిబ్రవరి 16 (రిపబ్లిక్ న్యూస్) :**రాయల భువనవిజయం సాహిత్య వేదిక & శ్రీకృష్ణదేవరాయ ఫౌండేషన్, వైఎస్సార్ కడప జిల్లా.శ్రీకృష్ణదేవరాయల వారి జయంతి సందర్భంగా, మైదుకూరు నియోజకవర్గంలోని శ్రీ బ్రహ్మంగారి మఠం, శ్రీ అచలానంద ఆశ్రమంలో రాయల జాతీయ మహా కవి సమ్మేళనం నిర్వహించారు మన నంద్యాల చెందిన రచయిత కొప్పుల ప్రసాద్ పాల్గొని కవిత గానం చేయడం జరిగింది ఈ సందర్భంగా కవిని ఘనంగా సన్మానించడం జరిగింది. ముఖ్య అతిథిగా శ్రీ శ్రీ శ్రీ విరజానంత స్వామి నిర్వాహకులు అల్లం రంగనాయకులు రాయల్ గారికి మరియు శ్రీ బొల్లు రామమోహన్ పాల్గొనడం జరిగింది.కొప్పుల ప్రసాద్ ను న్యూక్లియస్ కళాశాల యాజమాన్యం మురళీధర్ రెడ్డి, వాసుదేవ రెడ్డి, న్యాయవాది వెదుర్ల రామచంద్రరావు,శాస్త్రవేత్త రవీంద్రనాథ్, డాక్టర్ రవికృష్ణ, డాక్టర్ ఉదయ్ శంకర్, డాక్టర్ సహదేవుడు, అన్నెం శ్రీనివాసరెడ్డి, నరేంద్ర తదితర సాహితీవేత్తలు, పండితులు అభినందించారు.

## రాజస్థాన్ ఫ్యాక్టరీలో అగ్నిప్రమాదం

### ఏడుగురు వ్యక్తుల సజీవ దహనం

జయపుర, **ఫిబ్రవరి 16 (రిపబ్లిక్ న్యూస్)**

రాజస్థాన్‌లో భివాడీలోని ఓ రసాయన ఫ్యాక్టరీ లో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఏడుగురు సజీవ దహనమయ్యారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సోమవారం తెల్లవారుజామున భివాడీలోని ఓ రసాయన ఫ్యాక్టరీలో ఒక్కసారిగా మంటలు ఎగసిపడ్డాయి. అనంతరం భారీ పేలుళ్లు సంభవించడంతో స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలానికి చేరుకున్న సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. ముందుజాగ్రత్త చర్యగా, సమీపంలోని కర్మాగారాల్లో పని చేస్తున్నవారిని ఖాళీ చేయించామన్నారు. ఈ ప్రమాదంలో సజీవదహనమైన ఏడుగురి మృతదేహాలను బయటకు తీసినట్లు అధికారులు పేర్కొన్నారు. మరికొందరు కార్మికులు మంటల్లో చిక్కుకున్నట్లు తెలుస్తోంది. అయితే ఎంతమంది ఉన్నారనే విషయంపై స్పష్టత రావాల్సిఉంది. ప్రమాదంలో రూ.లక్షలు విలువ చేసే వస్తువులు, యంత్రాలు బూడిదయ్యాయన్నారు. ఫ్యాక్టరీలో నిల్వ చేసిన గ్యాస్ సిలిండర్లు పేలడంతో ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్లు అనుమానం వ్యక్తంచేశారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. అగ్ని ప్రమాదంలో ఏడుగురు మృతి చెందడంపై ప్రధాని నరేంద్ర మోదీ విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు. ఈ ఘటనలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ ప్రమాదంపై ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. ఈ ఘటనలో గాయపడిన వారికి మెరుగైన వైద్య చికిత్స అందించాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు.

## వరాహనది ఉత్తరవాహిని తీరంలో భక్తుల సందడి

### ఏర్పాట్లను పర్యవేక్షించిన స్పీకర్ అయ్యన్న పాత్రుడు



అనకాపల్లి, **ఫిబ్రవరి 16 (రిపబ్లిక్ న్యూస్)** మహాశివరాత్రిని పురస్కరించుకొని అనకాపల్లి జిల్లా బలిఘట్టంలో పవిత్ర ఉత్తర వాహిని తీరానికి సోమవారం భక్తులు పోటెత్తారు. ఆదివారం రాత్రి జాగరణ చేసిన భక్తులంతా సోమవారం పుణ్యస్నానాలు ఆచరించేందుకు వరాహనది ఉత్తర వాహిని తీరానికి భారీగా విచ్చేశారు. అనంతరం వారంతా బలిఘట్టం బ్రహ్మ లింగేశ్వర స్వామిని దర్శించుకున్నారు. శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు స్వయంగా ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు సూచనలు ఇచ్చారు. అనంతరం పుణ్యస్నానాలకు విచ్చేసిన భక్తుల సౌకర్యార్థం అన్నవరం సత్యనారాయణ స్వామి దేవస్థానం వద్ద అన్నపూర్ణ అక్షయపాత్ర ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అల్పాహారాన్ని పంపిణీ చేశారు. అయ్యన్నపాత్రుడు, ఆయన సతీమణి, కౌన్సిలర్ చింతకాయల పద్మావతి స్వయంగా పాల్గొని భక్తులకు అల్పాహారాన్ని వడ్డించారు.

## అహోబిలంలో నేడు కోయిల్ఆళ్వార్ తిరుమంజనం



నంద్యాల, **ఫిబ్రవరి 16 (రిపబ్లిక్ న్యూస్)**

ప్రసిద్ధ వైష్ణవ క్షేత్రం అహోబిలం లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించనున్నారు. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని తిరుమంజనం నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ఫిబ్రవరి 17వ తేదీన మంగళవారం నాడు దర్శనాలు నిలిపివేయనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 3 గంటల వరకు దర్శనాలు ఉండవని భక్తులు గమనించాలని కోరారు. ఫిబ్రవరి 20వ తేదీ నుంచి బ్రహ్మోత్సవాలు జరగనున్నాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం చేస్తున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా ఆలయ గర్భగుడిలో సుగంధ ద్రవ్యాలతో శుద్ధి కార్యక్రమం ఉంటుందని సీఏవో పేర్కొన్నారు.

# ఎగ్జిబిషన్ "శ్రీను"కు ఘన సత్కారం





**నంద్యాల ఫిబ్రవరి 16 (రిపబ్లిక్ న్యూస్) :**

నంద్యాల పట్టణ ప్రథమనంది సమీపంలో రెండు నెలల పాటు ఎగ్జిబిషన్ కొనసాగించిన నిర్వాహకుడు శ్రీనును సోమవారం ఘనంగా సత్కరించారు.. సీనియర్ ఫోటోగ్రాఫర్ చింతలపల్లి వాసు ఆధ్వర్యంలో నంద్యాల రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో నిర్వహించిన ఆత్మీయ సత్కార కార్యక్రమానికి పట్టణ ప్రముఖులు రామకృష్ణ డిగ్రీ కళాశాల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి, సూరన సారస్వత సంఘం అధ్యక్షులు డాక్టర్ గెలివి సహదేవుడు టిడిపి సీనియర్ నాయకులు జిల్లెల్ల శ్రీరాములు తదితరులు హాజరయ్యారు.. ఈ సందర్భంగా డాక్టర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఎగ్జిబిషన్ లో అయోధ్య రామాలయం ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందని, శ్రీను గారు ఎంతో సృజనాత్మకంగా ఆలయ నమూనాను ఏర్పాటు చేశారని, బాల రాముని ప్రతిమ ఈ ప్రాంత వాసులను ఎంతో అలరించిందని పేర్కొన్నారు... చింతలపల్లి వాసు మాట్లాడుతూ రామాలయ నమూనా రాముని విగ్రహం ఏర్పాటుతో ఎగ్జిబిషన్లో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసిందన్నారు. వందలాదిమంది సందర్శకులు ,చిన్నారులు ఆలయ నమూనాను ఆసక్తిగా తిలకించాలని పేర్కొన్నారు.... డాక్టర్ గెలివి సహదేవుడు బాల రాముని వైభవాన్ని , ఆలయ విశిష్టతలను వివరించారు.. ప్రజలలో భక్తి భావాన్ని పెంచిన ఎగ్జిబిషన్ నిర్వాహకులను అభినందించారు.. టిడిపి నాయకుడు జిల్లెల్ల శ్రీరాములు మాట్లాడుతూ బాల రాముడు విగ్రహాన్ని అద్భుతంగా తీర్చిదిద్ది ప్రజల సందర్శనార్థం ఎగ్జిబిషన్ లో ఏర్పాటు చేయడం అభినందించదగ్గ విషయమని తెలిపారు. సన్మాన గ్రహీత శ్రీను మాట్లాడుతూ అయోధ్య రాముడిని చూసిన అనుభూతిని సందర్శకుల లో కలిగించాలనే భావనతో ఈ ఆలయ నమూనా ఏర్పాటు చేశామని అద్భుతమైన రీతిలో ప్రజాదరణ లభించడం తన అదృష్టం అన్నారు. తనను సత్కరించిన నంద్యాల వాసులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పాలూరు సుబ్బారావు ,మారంశేషయ్య తదితరులు పాల్గొన్నారు

## నెల రోజుల పాటు ఎముకలు,కీళ్ళ ఉచిత ఓ.పి. వైద్య సేవలు

**. రంజాన్ మాసం పురస్కరించుకుని ఉచిత వైద్య సేవలు ప్రశంసనీయం**

**: మంత్రి ఎన్.ఎం.డి.ఫరూక్**

**. ప్రముఖ ఎముకలు, కీళ్ల నిపుణులు డాక్టర్ మహమ్మద్ రఫీ వైద్య సేవలు అందిస్తారు**

**పద్మావతి నగర్ జి.ఎస్.ఆర్.ఆసుపత్రిలో. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు**

**. ప్రజలందరూ సద్వినియోగం చేసుకోండి: డాక్టర్ రవి కృష్ణ, డాక్టర్ మధుసూదన రెడ్డి**




ఎముకలు కీళ్ల నెలరోజుల ఉచిత ఓపి వైద్య సేవల పోస్టర్స్ ఆవిష్కరిస్తున్న మంత్రి ఫరూక్. చిత్రంలో వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ మహమ్మద్ రఫీ, ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, తెలుగుదేశం పార్టీ జిల్లా వైద్య విభాగం అధ్యక్షులు డాక్టర్ మధుసూదన రెడ్డి, ప్రముఖ మానసిక వ్యాధి నిపుణురాలు డాక్టర్ ఆరీఫా బాను.

**నంద్యాల ఫిబ్రవరి 16( రిపబ్లిక్ న్యూస్) :**

పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకుని ఈనెల 18వ తేదీ నుండి వచ్చే నెల రంజాన్ పండుగ వరకు స్థానిక పద్మావతి నగర్ లో ఉన్న జి ఎస్ ఆర్ ఆసుపత్రిలో ప్రముఖ ఎముకలు కీళ్ల వైద్య నిపుణులు డాక్టర్ మహమ్మద్ రఫీ ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ప్రజలందరికీ ఉచిత ఓపి వైద్య సేవలు అందిస్తారు. ఈ ఉచిత వైద్య సేవల పోస్టర్స్ ను సోమవారం రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తన క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉచిత వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ మహమ్మద్ రఫీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐఎంఏ మాజీ అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ, తెలుగుదేశం పార్టీ జిల్లా వైద్య విభాగం అధ్యక్షులు డాక్టర్ మధుసూదన్ రెడ్డి, ప్రముఖ మానసిక వ్యాధి నిపుణురాలు డాక్టర్ ఆరీఫా బాను పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకుని డాక్టర్ మహమ్మద్ రఫీ ఉచిత వైద్య సేవలు నెలరోజులపాటు అందించడం ప్రశంసనీయమన్నారు. అన్ని వర్గాల ప్రజలు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవల్సిందిగా కోరారు.నంద్యాల వైద్యులు సేవా దృక్పథంతో పలువురు వైద్య శిబిరాలు, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అభినందించారు.

# వైభవంగా రథోత్సవం

**జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జిల్లా ఎస్పీ సునీల్ షోరాన్, జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ పర్యవేక్షణలో ఘనంగా శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్ల రథోత్సవం**





**నంద్యాల, బ్యూరో ఫిబ్రవరి 16 (ప్రజా రిపబ్లిక్):**



శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని స్వామి అమ్మవార్ల రథోత్సవం భక్తి శ్రద్ధల మధ్య వైభవోపేతంగా, కనుల పండుగగా నిర్వహించబడింది. వేలాది మంది భక్తులు పాల్గొని "హర హర మహాదేవ" నినాదాలతో క్షేత్రాన్ని మార్మోగించారు. ఉత్సవ మూర్తులైన స్వామి అమ్మవార్లను ప్రత్యేక అలంకరణలతో రథంపై ప్రతిష్టించి ఆలయ ప్రధాన వీధుల గుండా ఘనంగా ఊరేగించారు. అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య పూజా కార్యక్రమాలు నిర్వహించగా, భక్తులు భక్తిశ్రద్ధలతో రథాన్ని లాగుతూ తమ భక్తిని చాటుకున్నారు.ముందుగా సంప్రదాయాన్ని అనుసరించి రథోత్సవానికి ముందుగా రథాంగపూజ, రథాంగహోమం, రథాంగబలి కార్యక్రమాలు ఆగమశాస్త్రవిధానానుసారం నిర్వహించబడ్డాయి. రథాంగబలి కార్యక్రమంలో వసంతంతో నింవి నగుమ్మడి కాయలు, కొబ్బరికాయలు, కుంభం (అన్నం రాశి)లను సాత్వికబలిగా సమర్పించడం జరిగింది. అనంతరం శ్రీ స్వామి అమ్మవార్లను రథంపైకి వేంచేబు చేయించి వేదఘోషాలు, మంగళవాయిద్యాలు, శివనామస్మరణల మధ్య రథోత్సవం ప్రారంభమైంది. భక్తులు హారతులతో, జైజైధ్వనులతో స్వామి అమ్మవార్లను దర్శించుకునున్నారు. ఈ రథోత్సవ దర్శనం వలన సర్వపాపాలు తొలగిపోతాయని, కోరిన కోరికలు నెరవేరుతాయని శాస్త్రోక్త విశ్వాసం. రథోత్సవాన్ని పురస్కరించుకొని రథాన్ని ప్రత్యేకంగా అలంకరించారు. బంతి, చామంతి, గులాబీలు, కాగడాలు, కనకాంబరాలు, చాందిని, గ్లాడియోలస్, కార్నియా, ఆస్టర్స్ తదితరంగా మొత్తం 11 రకాల సుగంధ పుష్పాలతో రథాన్ని శోభాయమానంగా తీర్చిదిద్దారు. రాత్రివేళ వెలుగుల కాంతుల్లో రథం మరింత ఆకర్షణీయంగా కనువిందు చేసాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి రథోత్సవ ఏర్పాట్లను ప్రత్యక్షంగాపరిశీలించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. తాగునీరు, పారిశుద్ధ్యం, ట్రాఫిక్ నియంత్రణ, క్యూలైన్ల నిర్వహణ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించారు. జిల్లా ఎస్పీ సునీల్ షోరాన్ భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. రథోత్సవ మార్గమంతా సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షణ కొనసాగించబడింది. ట్రాఫిక్‌ను సమర్థవంతంగా మళ్లిస్తూ భక్తుల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టారు. జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ వివిధ శాఖల మధ్య సమన్వయం చేస్తూ సేవా కార్యక్రమాలు సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకున్నారు. భక్తులకు అన్నప్రసాదం, లడ్డూ ప్రసాదాల పంపిణీ, అగ్నిమాపక సిబ్బంది అప్రమత్తంగా ఉండేలా సూచనలు చేశారు. మహాశివరాత్రి సందర్భంగా నిర్వహించిన ఈ రథోత్సవం శ్రీశైల క్షేత్ర మహిమను మరింత చాటిచెప్పింది. రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొని దైవానుగ్రహం పొందారు. జిల్లా యంత్రాంగం సమన్వయంతో చేపట్టిన విస్తృత ఏర్పాట్లతో ఉత్సవం విజయవంతంగా ముగిసింది.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com